ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
శుక్రవారం, ఆగస్టు 21, 2026 | సంపుటి - 20 | సంచిక 323 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# 22ఎ సెక్షన్ దుర్వినియోగం
## రాహుల్ గాంధీకి హరీష్‌రావు లేఖ



హైదరాబాద్ : తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఆం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తరువాయి 2లో

## భద్రాచలం ఐదు గ్రామాలు
# తెలంగాణలో కలపాలి
## మంత్రి తుమ్మల లేఖల ద్వారా విజ్ఞప్తి



హైదరాబాద్ : రాష్ట్ర విభజన అనంతరం పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశాలను కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నించింది. గురువారం మహాబలిపురంలో కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు ప్రధాన అంశాలపై కేంద్రం, ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో తిరిగి విలీనం చేయాలని, పెద్దవాగు ప్రాజెక్టు శాశ్వత పునరుద్ధరణకు ఏపి వాటా నిధులు విడుదల చేయాలని, ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర నిర్ణయించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, భద్రాచలం, ఏలూరు రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించేలా కేంద్రాన్ని కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భద్రాచలం పరిసరాల్లోని యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలను తెలంగాణలో తిరిగి విలీనం చేయాలని తుమ్మల కోరారు.

తరువాయి 2లో

## తెలంగాణలో
# దోపిడీ పాలన
## నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత
## పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి
## బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్



న్యూఢిల్లీ : రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు. భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా

2లో

## కొండా సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం
### ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరిక
### సుష్మిత మాటలు జాగ్రత్త అంటూ హెచ్చరించిన ఇందిరా శోభన్



హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పార్టీలోని అంతర్గత పరిణామాలను లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి గతంలో తమ ఇంటికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అప్పట్లో ఆయనకు ఇచ్చిన గౌరవాన్ని గుర్తుచేశారు. సీఎం పదవిలో ఉన్నంత మాత్రాన ఎవరిని పడితే వారిని తక్కువ చేసి మాట్లాడకూడదని, ఆత్మగౌరవాన్ని

తరువాయి 2లో

## రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి
### వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం
### ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పిం చారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు.

2లో

# ధాన్యం బకాయిల ఎగవేత
## రైలుమిల్లర్లపై చర్యలకు రంగం సిద్ధం
## ఇడికి నివేదిక అందచేసిన తెలంగాణ ప్రభుత్వం



హైదరాబాద్ : తెలంగాణలో ప్రభుత్వ ధాన్యం బకాయిలను భారీగా ఎగవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొం టున్న రైస్ మిల్లర్లపై సివిల్ సప్లయ్ శాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ప్రభుత్వానికి భారీ మొత్తంలో బకాయిపడిన 20 మంది రైస్ మిల్లర్ల జాబితాను సివిల్ సప్లయ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి అందజేసినట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను మిల్లర్లు ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినట్లు

2లో



## కమిషన్‌లకోసమే
# 22ఏ జాబితా
### 30శాతం కమిషన్ల వసూళ్లపై జవాబివ్వాలి
### మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు

హైదరాబాద్ : కమిషన్‌ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ తీసుకొచ్చిందని బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇండ్లు, ప్రయివేట్ భూములను 22 ఏ లో చేర్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 22 ఏ ను అడ్డం పెట్టుకొని భూముల యజమానులను

2లో



# మంత్రి పొంగులేటి భారీ అవినీతి
### చర్చకు సవాల్ చేసిన బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
### అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి కోసం ఎదురుచూపు

హైదరాబాద్ : తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి తెరలేపారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని, హౌస్ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతిపై చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి శ్రీనివాస రెడ్డికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం సవాల్ చేశారు. తన సవాల్‌ను స్వీకరిస్తే అసెంబ్లీ మీడియా పాయింట్‌కు రావాలని కోరారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌కు

2లో

## వికసిత్ భారత్ నిర్మాణంలో
# దక్షిణాది కీలకం
## ఆర్థిక శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉంది
### దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకరాం ముఖ్యం
### సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సిఎం చంద్రబాబు



చెన్నై :

వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది ప్రాంతం కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ఏపీ సీఎం నారా చంద్ర బాబు నాయుడు ఆకాంక్షించారు. కేంద్ర – రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని ఏపీ సీఎం సూచించారు. గురువారం తమిళ నాడులోని మహాబలిపురంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావే శానికి దక్షిణాది రాష్ట్రాల ముఖ్య మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి ప్రస్తావి ంచారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారమే లక్ష్యమని తెలిపారు. దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందని ఆయన గుర్తు చేశారు.

2లో

## పంటల బీమా విషయంలో
# రైతులు త్వరపడాలి
## బీమా నమోదుకు ఈ నెలాఖరు వరకే గడువు
### ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రతి రైతు బీమా రక్షణ పొందాలి
### అసెంబ్లీ వేదికగా రైతులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు



అమరావతి : ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, అనిశ్చిత వర్షపాతం పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల బీమా విషయం లో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు సూచించారు. పంటల బీమా నమోదు చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉన్నందున రైతులు ఆలస్యం చేయకుండా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ వేదికగా పిలుపు నిచ్చారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా మారతాయో

తరువాయి 2లో

## 22ఎ సెక్షన్ దుర్వినియోగం

రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 30? కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. 22ంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.

## రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి

ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యువతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

## ధాన్యం బకాయిల ఎగవేత

అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, ధాన్యం లావాదేవీల్లో అక్రమ మార్గాల్లో నిధులు సమీకరించడం.. హవాలా రూపంలో డబ్బులు సంపాదించడం వంటి ఆరోపణలు కూడా మిల్లర్లపై ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, ధాన్యం కొనుగోళ్లు?మిల్లింగ్‌కు సంబంధించిన రికార్డులపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఈడీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ ధాన్యం బకాయిలను చెల్లించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మిల్లర్లపై కఠిన చర్యలకు పోలీస్ శాఖ కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 9 మంది రైస్ మిల్లర్లపై పీడీ యాక్ట్ ప్రయోగించే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల విషయంలో పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడం, బకాయిలను భారీగా పెండింగ్‌లో ఉంచడం, ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు అనుమానాలు ఉండటంతో ఈ చర్యలకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## కొండా సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం

దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని ఆమె ఘాటుగా స్పష్టం చేశారు. దీంతో పాటు.. రాజకీయాల్లో తన సొంత భవిష్యత్తుపై స్పష్టతనిస్తూ వచ్చే శాసనసభ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు తనకు పూర్తి అర్హతలు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారు. పార్టీ స్థాపన, అభివృద్ధిలో తమ కుటుంబం చేసిన త్యాగాలను వివరిస్తూ, తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఉండేది లేదని తెలిపారు. అవసరమైతే ఏ స్థాయికైనా వెళ్లి పోరాడతానని సీఎం వర్గానికి, పార్టీ నాయకత్వానికి ఆమె స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈ వ్యాఖ్యలు సొంత పార్టీలోనే కాక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపాయి. తాజాగా దీనిపై గాంధీ భవన్‌లో కాంగ్రెస్ మహిళా నేతలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత ఇందిరా శోభన్, కొండా సుష్మితపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'సుష్మితా.. మాటలు జాగ్రత్త' అంటూ హెచ్చరించిన ఆమె, సుష్మిత వైఖరిని, ప్రవర్తనను పూర్తిగా తప్పుబట్టారు. కొండా సురేఖ తమ అక్క కాబట్టి, ఆ బంధాన్ని గౌరవిస్తూనే కొండా సుష్మితకు ఒక అక్క కూతురిగా మర్యాద ఇస్తున్నామని చెప్పారు. అయితే అసలు సుష్మిత పార్టీలో ఉందా లేదా అన్నది స్పష్టం చేయాలని సూచించారు. ప్రస్తుత ఎమ్మెల్యేల గురించి ముఖ్యమంత్రి మాట్లాడకపోతే ఇంకెవరి గురించి మాట్లాడతారని ప్రశ్నిస్తూ, పార్టీ లైన్‌లో ఉండి పని చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. సుష్మిత మాట్లాడే తీరు ఆమె తల్లిదండ్రుల పెంపకాన్నే ప్రశ్నించేలా ఉందని ఇందిరా శోభన్ వ్యాఖ్యానించారు. సినిమాలు చూసి డ్యామేజీ సింపుల్ డైలాగులు కొట్టడం రాజకీయాల్లో నడవదని స్పష్టం చేశారు. సుష్మిత వెనక ఉండి బీఆర్ఎస్ లేదా బీజేపీ నేతలు ఇలా మాట్లాడిస్తున్నారనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. మంత్రి పదవి తన తల్లికి దక్కిందంటే అది ఆమె కుటుంబానికి, సామాజిక వర్గానికి వచ్చిన గౌరవమే కదా అని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి సంబంధించి ఏ పదవులు లేకపోయినా, వారిని వివాదాల్లోకి గురిచేయడం సరికాదన్నారు. గతంలోనే కొండా సురేఖ ఒకసారి క్షమాపణలు చెప్పారని, ఇప్పుడు మళ్లీ ఇలాంటి వివాదాలు సృష్టించడం వల్ల పక్క పార్టీలకే అవకాశం ఇచ్చినట్లవుతుందని మండిపడ్డారు. ఎవరికైనా చిట్టా ఉంటే దానిని దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని, ఊరికే బెదిరింపులకు దిగకూడదని అన్నారు. పొలిటికల్ మెచ్యూరిటీ లేకుండా మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి అభిమానులు ఇలాంటి వ్యాఖ్యలను చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కౌంటర్ ఇస్తే మరింత రెచ్చిపోతానని సుష్మిత అంటున్నారని, అలా రెచ్చిపోతే పుచ్చిపోతావని గట్టిగా హెచ్చరించారు. పార్టీ కోసం ఎంతో కష్టపడిన కార్యకర్తలకు పదవులు అడగాలి తప్ప, తనేం చేసిందని ఎమ్మెల్యే పదవి కోరుతోందో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం తగదని, ఇకనైనా సుష్మిత తన తాటాకు చప్పుళ్లు కట్టిపెట్టి ప్రవర్తన మార్చుకోవాలని స్పష్టం చేశారు.

## ప్రత్యక్ష పద్ధతిలో స్థానిక ఎన్నికలు

### అభినందనీయమన్న ఎంపి శ్రీభరత్

విశాఖపట్నం,ఆగస్ట్20 : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యక్ష పద్ధతిలో జడ్పీ ఎన్నిక జరగాలంటూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని విశాఖ ఎంపీ శ్రీభరత్ అభినందించారు. గురువారం విశాఖ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఎంపీ తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలు నుంచి రాష్ట్రం ఇంకా పూర్తిగా రికవరీ అవ్వలేదని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో మంచి ప్రతిపక్షం లేదని... ప్రతిపక్షంలో ఉన్నవారికి వారి పాత్ర అర్థం కావడం లేదని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో వలన నీటి సమస్య తలెత్తుతోందన్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని డేటా సెంటర్ల వలన నీటి సమస్య వస్తోందని కొన్ని శక్తులు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. డేటా సెంటర్లు రావడానికి ఇంకా రెండు సంవత్సరాలు సమయం పడుతుందని తెలిపారు. వర్షాలపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. పోలవరం నీటిని విశాఖకు తీసుకువస్తున్నారని, నదులన్నీ అనుసంధానం అయిన తర్వాత దక్షిణ భారతదేశంలో నీటి సమస్య తగ్గుతుందని ఎంపీ శ్రీభరత్ వెల్లడించారు

# వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలకం

2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10 సంస్థలు.. 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదన్నారు. విభజన సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో సాకారం అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానించేలా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఆయన ప్రతిపాదించారు. కుప్పం మీదుగా బు÷-లలెట్ ట్రైన్ నడపాలని పేర్కొన్నారు. రాజధాని అమరావతి – బెంగళూరు – చెన్నై నగరాలను అనుసంధానించేలా ఈ రవాణా వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సీఎం చంద్రబాబు వివరించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానిం చాలనీ చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునేలా మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్ ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. రాజధాని అమరావతికి చట్టబద్ధ రాజధాని హోదా సాధించామని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేశారు. వనరుల లోటు, సెక్షన్ 56లోని అంశాలను పరిష్కరించాలనీ కేంద్రాన్ని ఆయన కోరారు. దుగ్గరాజుపట్నం పోర్టు, గ్రి÷నైరీ ప్రతిపాదనలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే కడప జేఎస్‌డబ్ల్యూ రైల్వే లింక్‌కు కూడా కేంద్ర అనుమతులు మంజూరు చేయాలన్నారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకుపైగా నీటిని మళ్లించే ప్రతిపాదన ఉందన్నారు. గోదావరి – కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గంగా – కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక ఆవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివరించారు. నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కోరారు. సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారని ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు ముఖ్యమంత్రులు పేర్కొన్నారు. సీనియర్ నాయకుడిగా విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారంటూ సీఎం చంద్రబాబును కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ప్రశంసించారు.

## పంటల బీమా విషయంలో రైతులు త్వరపడాలి

అంచనా వేయలేమని, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం వంటి పరిస్థితుల్లో రైతుకు ఆర్థిక రక్షణ కల్పించడంలో పంటల బీమా అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. రైతులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు. రైతుపై ప్రీమియం భారం చాలా స్వల్పమే పంటల బీమా కోసం రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వాటా చాలా తక్కువగా ఉంటుందని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రాంతం, పంటను బట్టి రైతు వాటా మారుతుందని, కొన్ని ప్రాంతాల్లో రైతు చెల్లించాల్సిన మొత్తం అత్యంత స్వల్పంగా ఉందన్నారు. మిగిలిన ప్రీమియం భారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయని వివరించారు. స్వల్ప మొత్తాన్ని చెల్లించడం ద్వారా పంట నష్టం సంభవించినప్పుడు బీమా రక్షణ పొందే అవకాశం ఉన్నందున రైతులు దీనిని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకోవాలి.. పంటల బీమా నమోదును కేవలం వ్యవసాయ శాఖ కార్యక్రమంగా చూడకుండా ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, పంటల బీమా వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్హులైన రైతులందరూ బీమా నమోదు చేసుకునేలా ఎమ్మెల్యేలు చొరవ చూపాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల బీమాను తేలికగా తీసుకోవద్దు. ఈ నెలాఖరు వరకే అవకాశం ఉంది. చివరి రోజు వరకు వేచి చూడకుండా ప్రతి రైతు వెంటనే నమోదు చేసుకోవాలి. స్వల్ప ప్రీమియంతో లభించే బీమా రక్షణను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

## కమిషన్‌ల కోసమే 22ఏ జాబితా

భయపెట్టి 30 నుండి శాతం కమిషన్లను వసూలు చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం తప్పిదాలు చేసి అధికారులపై నెపం పెట్టి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని విమర్శించారు. కరోనా సమయంలో సరిపడా ఆక్సిజన్, బెడ్ లు లేక ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరాల కోసం ముందు చూపుతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సనత్ నగర్, అల్వాల్, కొత్తపేట ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ నిర్మాణ పనులు చేపట్టిందని వివరించారు. తమ ప్రభుత్వ హయాంలోనే 60 శాతం పనులు పూర్తయ్యాయి అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. సనత్ నగర్ టిమ్స్‌ను కట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడం అవివేకమని విమర్శించారు. హాస్పిటల్ లో అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించకుండా హడావుడిగా ప్రారంభించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ సభలో అధికారిక కార్యక్రమం అనే సోయి లేకుండా వైద్యులు, నర్సింగ్ విద్యార్థుల ముందు ముఖ్యమంత్రి నోటికొచ్చినట్లు పచ్చి అబద్దాలు మాట్లాడారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ లు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, నోటిని అదుపులో పెట్టుకోవాలని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బాధ్యత గల పదవిలో ఉంటూ గౌరవం, సంస్కారం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు సంస్కారం అడ్డం వస్తుందని, లేదంటే మీకన్నా ఎక్కువ మాట్లాడగలమని చెప్పారు. ప్రజాపాలన అని ఒక వైపు ప్రచారం చేసుకుంటూ మరో వైపు నిర్బంధాలు, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## భద్రాచలం ఐదు గ్రామాలు తెలంగాణలో కలపాలి

ఈ ఐదు పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా, వాటి మొత్తం భౌగోళిక విస్తీర్ణం 11,122.01 ఎకరాలు అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఈ గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్నప్పటికీ, భౌగోళికంగా తెలంగాణతోనే ఎక్కువ అనుసంధానం కలిగి ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ ఐదు పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా, వాటి మొత్తం భౌగోళిక విస్తీర్ణం 11,122.01 ఎకరాలు అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఈ గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్నప్పటికీ, భౌగోళికంగా తెలంగాణతోనే ఎక్కువ అనుసంధానం కలిగి ఉన్నాయని మంత్రి తెలిపారు. ఆయా ప్రాంతాల నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం సుమారు 282 కిలోమీటర్ల దూరంలో ఉండగా, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉందని వివరించారు. పరిపాలనా సేవలు, వైద్యం, విద్య, మార్కెట్లకు వెళ్లడంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ, అటవీ ఉత్పత్తుల రవాణాలో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు సమస్యగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దులకు సమీపంలోని ఈ ప్రాంతంలో భద్రతా వ్యవస్థల సమన్వయానికి కూడా ప్రస్తుత భౌగోళిక విభజన ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. పొంగులేటి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం తెలంగాణలో ఉండగా, ఆలయానికి సంబంధించిన భూముల్లో కొంత భాగం పురుషోత్తపట్నంలో ఉండటం వల్ల పరిపాలనా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ భౌగోళిక అసమానతను సరిచేసేందుకు కేంద్రం జోక్యం చేసుకుని ఐదు పంచాయతీలను తెలంగాణలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. 2024 జూలై 18న భారీ వర్షాలకు దెబ్బతిన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి వద్ద ఉన్న పెద్దవాగు ప్రాజెక్టును శాశ్వతంగా పునరుద్ధరించేందుకు రూ.92.20 కోట్లు అవసరమని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 16 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, మొత్తం ఆయకట్టులో 85.25 శాతం(13,640 ఎకరాలు) ఏపి పరిధిలోనే ఉందన్నారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువు

### ప్రతిరోజూ ఎక్కడో ఓచోట నేరాలు.. బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు

హైదరాబాద్,ఆగస్ట్20 : రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా ఏదో మూల ప్రతిరోజు నేరాలు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాంతిభద్రతలను గాలికొదిలేశారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమతో కలిసి మాట్లాడారు. ఒక్క ఇంట్లోనే ఆరుగురు మహిళలు హత్యకు గురయిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వారు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి, మద్యం వల్ల యువత బలైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చదువు చెప్పే టీచర్‌కు విద్యార్థుల నుంచి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కరీంనగర్ లో పట్ట పగలు జ్యూవెల్లరీ షాప్ లో దొంగతనం, కేంద్ర మంత్రి కుమారుడు యువతిపై అసభ్యప్రవర్తన, విచ్చలవిడిగా డ్రగ్స్ విక్రయాలు తదితర ఘటనలు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు భద్రత కల్పించారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యాపారాలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని వెల్లడించారు. డ్రగ్స్ అరికట్టడంలో ఈగల్ ఫోర్స్ పని చేస్తుందా ? ఈగలు కొడుతుందా అనే అనుమానం వస్తోందని విమర్శించారు. కొండమల్లెపల్లిలో ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య వెనుక డ్రగ్స్ మాఫియా హస్తంపై విచారణ చేయాలని, ఈ హత్య వెనుక ఏమైనా కుట్ర ఉందా అనే కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం

### హజరైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు

మహాబలిపురం, ఆగస్టు 20 : హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం మహాబలిపురంలో జరిగింది. ఈ సమావేశంకు ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు హాజరయ్యారు. సమావేశంలో ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి ( సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని సీఎం సూచించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానించడంతోపాటు దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని స్పష్టం చేసారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునే మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదించిన చేసారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కోరిన ముఖ్యమంత్రి దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందన్నారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ప్రసంగంలో పేర్కొన్న సీఎం, విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలు 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదనీ వెల్లడించారు. కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకు పైగా నీటిని మళ్లించే ప్రతిపాదన చేసిన సీఎం, గోదావరి, కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాఖ్యానించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. గంగా, కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక అవసరం అన్న చంద్రబాబు, నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలన్నారు. సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని కొనియాడిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్ తో మాట్లాడారని పేర్కొన్నారు. విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారని ప్రశంసించారు కర్ణాటక సీఎం డీకే శివకుమార్.

## తెలంగాణలో దోపిడీ పాలన

నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22 ం భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, దందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూస్తే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండి పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. ధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాలని ఇటీవల హైకోర్టు వ్యాఖ్యలు చేసిందన్నారు. ఎవరి ఇళ్లు ఎప్పుడు నిషేధిత జాబితాలోకి వెళ్తుందో అని ప్రజలు భయపడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## మంత్రి పొంగులేటి భారీ అవినీతి

ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా తన సవాల్‌పై చర్చకు రావాలని మంత్రిని ఏలేటి మరోసారి డిమాండ్ చేశారు. తాను మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడే ఉంటానని, శ్రీనివాస రెడ్డి రావాలని డెడ్ లైన్ విధించారు. ఈ సందర్భంగా భూభారతి, 22ఏలో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఫీనిక్స్, రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థలకు భూ బదలాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రజల భూములను లాక్కున్నారని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. పొంగులేటి వచ్చి వివరణ ఇచ్చే వరకు తాను కదిలేది లేదని తేల్చి చెప్పారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి వివరణ ఇస్తారా? లేక పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇస్తారా? అంటూ సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఎవరొచ్చినా సరే తన వద్ద ఉన్న ఆధారాలను అందిస్తానని మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

## సిక్కు వ్యతిరేక అల్లర్ల నిందితుడు

### జైలులోనే సజ్జన్ కుమార్ మృతి

న్యూఢిల్లీ,ఆగస్ట్20 : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ (80) కన్నుమూశారు. ఢిల్లీలోని తీహార్ జైల్‌లో ఉన్న ఆయనను గురువారం సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు తెలిపారు. సజ్జన్ మృతికి గల కారణాలు ఆసుపత్రి వర్గాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1984లో సిక్కు మతస్తులైన తన బాడీ గార్డుల చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఆ తరువాత ఢిల్లీ సహా ఉత్తరాదిన పలు ప్రాంతాల్లో సిక్కులపై భారీ స్థాయిలో మూక దాడులు జరిగాయి. ఇందుకు సంబంధించి కొన్ని కేసుల్లో సజ్జన్ కుమార్ దోషిగా తేలారు. ఈ దాడుల్లో సిక్కుల వ్యాపారాలు, నివాససముదాయాలపై దాడులు జరిగాయి. అనేక మంది కన్నుమూశారు. అధికారిక గణాంకాల ప్రకారం, నాటి దాడుల్లో 3 వేల పైచిలుకు మంది కన్నుమూశారు. పలామ్ కాలనీ ఏరియాలో జరిగిన ఐదుగురి హత్య ఉదంతంలో ఢిల్లీ హైకోర్టు సజ్జన్ కుమార్‌ను 2018లో దోషిగా తేల్చింది. యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆ తరువాత ఢిల్లీ సారస్వత్ నగర్‌లో ఇద్దరు సిక్కుల హత్య కేసులో ఢిల్లీ హైకోర్టు 2025లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. అయితే, ఢిల్లీలోని జనక్‌పురి, వికాస్‌పురి ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనల కేసులో మాత్రం సజ్జన్ పాత్రను నిరూపించే ఆధారాలు లేకపోవడంతో కోర్టులో విముక్తి లభించింది. జాట్ వర్గం కీలక నేత సజ్జన్ కుమార్ 1980ల్లో ఢిల్లీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1977లో స్థానిక కౌన్సిలర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన ఆ తరువాత ఔటర్ ఢిల్లీ నియోజకర్గం నుంచి మూడు సార్లు ఎంపీగా గెలిచారు.

## ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

హైదరాబాద్,ఆగస్ట్20 : ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి చిక్కారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీపట్నం ఆర్డీవో కార్యాలయంలో అడ్మిన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగాయి. హస్తినాపురం డివిజన్ పరిధిలోని సంతోషిమాత కాలనీలో ఉన్న శ్రీనివాస్ రెడ్డి నివాసంతో పాటు 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆస్తులు, పత్రాలు ఇతర కీలక ఆధారాలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు.

# కోతిరాంపూర్, చింతకుంటలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**



కరీంనగర్ టౌన్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్) : కరీంనగర్ నగరంలోని కోతిరాంపూర్, చింతకుంట ప్రాంతాల్లో బంజారా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తీజ్ ఉత్సవాలు మహిళల్లో ఐక్యత, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఉత్సవాల్లో బంజారా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు ,బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ,కార్పొరేటర్లు మాసం గణేష్, ఏపీపీ చంద్ర,బండ రమణారెడ్డి ,తోట అనిల్ ,గాజా రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కర్ర పద్మ అనిల్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, విప్పల సాయి జ్యోతి, గడ్డి ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

# తల్లి గొంతు కోసి తనయుడి బలవన్మరణం...!



మానకొండూర్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం వెల్దిలో ఓ యువకుడు తన తల్లి గొంతుకోసి తాను ఆత్మాహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన వడ్దూరి శ్రావణ్ కుమార్ (33) అనే వ్యక్తి గత కొంతకాలంగా తన భార్య రాకపోవడంతో మానసిక స్థితిని కోల్పోయాడు. ఈ క్రమంలో గురువారం ఇంట్లో ఉన్న తన తల్లి దుర్గమ్మ గొంతును కత్తితో కోసి అనంతరం తానూ ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. దుర్గమ్మ రక్తమడుగులో ఉండడాన్ని చూసిన స్థానికులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటన స్థలాన్ని ఏసిపి విజయ్ కుమార్,సిఐ పి.శ్రీలత పరిశీలించి మృతుడి తండ్రి నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# న్యూసెన్స్‌కు పాల్పడిన ఐదుగురికి స్వచ్ఛభారత్ శిక్ష

మేడ్చల్, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్) : బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ, న్యూసెన్స్‌కు పాల్పడిన ఐదుగురికి కోర్టు స్వచ్ఛభారత్ శిక్ష విధించింది. చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్ ఓపెన్ గ్రౌండ్‌లో ఈ నెల 19న పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరితో పాటు పబ్లిక్ ప్లేస్‌లో న్యూసెన్స్ చేస్తున్న మరో ముగ్గురిని గుర్తించారు. మొత్తం ఐదుగురిపై పోలీసులు ఈ–పెట్టి కేసులు నమోదు చేసి కుషాయిగూడలోని 5వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన మెజిస్ట్రేట్ గురువారం ఐదుగురికి సోషల్ సర్వీస్‌లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనేలా శిక్ష విధించారు. దీంతో చర్లపల్లి పోలీసులు కోర్టు ఆదేశాల మేరకు వారితో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయించారు. పబ్లిక్ ప్లేసుల్లో మద్యం సేవించడం, న్యూసెన్స్ చేయడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



# నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి

**యువత శక్తిని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర సర్కార్**

**సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**




కరీంనగర్ టౌన్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్) : దేశంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఉద్యోగ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూఅత్యధిక యువశక్తి కలిగిన దేశం మనదని, దేశాభివృద్ధిలో యువత శక్తిని వినియోగించుకోవాలనే సోయి పాలకవర్గాలకు లేదన్నారు. నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులను కించపరిచేలా బిజెపి నాయకులు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఉద్యోగాల కోసం ప్రశ్నించే యువకులకు సమాధానం చెప్పాల్సింది పోగా పకోడీలు బజ్జీలు వేయడం కూడా ఉద్యోగాలే అంటూ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రధాని మొదలుకొని బిజెపి ఎంపీ రఘునందన్ రావు వరకు ఇదే ధోరణితో మాట్లాడడం మాట్లాడడం తగదన్నారు. దేశంలో, రాష్ట్రంలో లక్షలాది మంది విద్యావంతులైన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షలకు పైగా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాలకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేసి నియామకాలు చేపట్టాలని, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20 వేల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. డిస్సీ , జెల్ , డీల్ , గ్రూప్ --1, గ్రూప్ --2, +తీశీబజూ--3, గ్రూప్ --4 తదితర అన్ని శాఖల్లో ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఉద్యోగాలు పొందే వరకు అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.5,000 నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రాజీవ్ యువ వికాస పథకాన్ని వెంటనే అమలు చేసి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కరీంనగర్ జిల్లాలోని ఐటీ సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ--ప్రైవేట్ సంస్థల్లో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొత్త పరిశ్రమలు, ఐటీ కంపెనీలను ఏర్పాటు చేసి స్థానికంగానే పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి స్వామి కి వినతిపత్రం సమర్పించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, గుడి కందుల సత్యం, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, వెల్మారెడ్డి రాజిరెడ్డి, జి రాజేశం, డి నరేష్ పటేల్, కొప్పుల శంకర్, కోనేటి నాగమణి, తిప్పారపు సురేష్, నాయకులు రాయి కంటి శ్రీనివాస్,జి.సూర్య,మాతంగి శంకర్, గుండేటి వాసుదేవ్, పిల్లి రవి, ప్రభాకర్, బాసర సంపత్ రావు, సిహెచ్ రాములు, రాజ్ కుమార్, శివ, అరవింద్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, బోగేష్, పిట్టల తిరుపతి, ఏ అశోక్, పి శ్రీకాంత్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు రాజీవ్ గాంధీ ఆదర్శప్రాయ నాయకుడు

**గంగారాంలో యువతతో ఓటు హక్కు నమోదు కార్యక్రమం**



క్రైమ్ న్యూస్, రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : భారత మాజీ ప్రధాని, యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడిగా నిలిచిన రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని గంగారాంలో 18 సంవత్సరాలు నిండిన యువతతో కలిసి ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, ఇతర నాయకులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యంగా యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, టెలికాం, సమాచార సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు పునాది వేయడం వంటి నిర్ణయాలు దేశ ప్రగతికి దోహదపడ్డాయని తెలిపారు. హైదరాబాద్ నేడు సమాచార సాంకేతిక రంగంలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణలు కూడా కీలక కారణమని పేర్కొన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరణానంతరం 40 ఏళ్ల వయసులో దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ, యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించేందుకు ఎంతో కృషి చేశారని అన్నారు. దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్‌లో బస్తీబాట.. సమస్యలపై బీజేపీ నేతల ఆరా



క్రైమ్ న్యూస్, రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్తీబాట కార్యక్రమంలో భాగంగా గురువారం అంజయ్య నగర్ డివిజన్‌లో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కె.ఎస్. రత్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంజయ్య నగర్, బంజారా బస్తీల్లో పర్యటించిన నాయకులు స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లేకుండా 7, 8 అంతస్తుల భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రతిరోజూ డ్రైనేజీ పొంగిపొర్లుతోందని, రహదారులు అధ్వానంగా మారాయని స్థానికులు నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను బీజేపీ నాయకులు, కార్యకర్తల దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నిస్తూ పోరాటం చేస్తామని అన్నారు. అంజయ్య నగర్, బంజారా బస్తీల్లో గుర్తించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ ప్రాంతాల్లోని రేషన్ దుకాణాలను నాయకులు పరిశీలించారు. రేషన్ బియ్యం పంపిణీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యానికి సంబంధించిన వివరాలు ప్రజలకు తెలిసేలా రేషన్ దుకాణాల వద్ద సమాచారం ఏర్పాటు చేయాలని కోరారు. రేషన్ దుకాణాల వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను తెలియజేసే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని రవికుమార్ యాదవ్ తెలిపారు. ప్రతి డివిజన్‌లోని బస్తీలు, కాలనీల్లో రేషన్ దుకాణాల వద్ద ఇలాంటి సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, సంతోష్ కుమార్, మన్యం కొండ సాగర్, సరోజ రెడ్డి, ఆమని, సాగర్, వెంకటేష్, కిషన్, క్రాంతి, ధనరాజ్, మోహిత్, శంకర్, సంజీవ్, చందు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వంపై కార్మిక లోకం కదం తొక్కాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ విడుదల లిఆహ్వాన సంఘం చీఫ్ ప్యాట్రన్,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




కరీంనగర్ టౌన్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక హక్కులు,చట్టాలను మార్చేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని, వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం కార్మికంలోకంపై ఎంతైనా ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చీఫ్ ప్యాట్రన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను నాయకులతో కలిసి చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలుస్తున్న ఏఐటీయూసీ శ్రమకు తగ్గ ఫలితం కావాలని,పని గంటలు తగ్గించాలని, వేతనాలు పెంచాలని, కనీస వేతనాల కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని, ఎంతోమంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపి అనేక చట్టాలు తీసుకువచ్చిన కార్మిక సంఘమని, కార్మిక చట్టాలు,హక్కులను కాపాడిన సంఘం ఏఐటీయూసి అన్నారు. కార్మికులు ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న సమ్మె చేసే హక్కును కూడా కాలరాయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూన్న బీజేపీ ప్రభుత్వంపై ఉద్యమించాలని, కార్మిక చట్టాలను సంస్కరణల పేరుతో రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మికుల పొట్టలు కొడుతున్న నరేంద్ర మోడీ కి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం కార్మిక లోకం చెప్పాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. విమర్శించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో సెప్టెంబర్ 6,7,8 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసి నాలుగవ మహాసభలను విజయవంతం చేయడానికి మొదటి రోజు జరిగే బహిరంగ సభకు వేలాదిగా కార్మిక వర్గం తరలిరావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు పంజాల శ్రీనివాస్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, టేకుమల్ల సమ్మయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,న్యాలపట్ల రాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు వెల్దండి దామోదర్,రజిత,పిట్టల సమ్మయ్య,కడారి బీరయ్య,కాశెట్టి లక్ష్మణ్,జంగ తిరుపతి,పిట్టల శ్రీనివాస్,జక్కుల ఆగయ్య,దాసరి ప్రభాకర్, రాకేష్,కెమ్మసారం శ్రీనివాస్,అల్లేపు రాజు,మొగిలిపాలెం, మల్లేశం,పోచయ్య,లక్ష్మణ్,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి జిహెచ్ఎంసి ఆఫీస్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నట్టా లేనట్టా?

**అంతా నేనే అంటూ అవుట్సోర్సింగ్ సిబ్బంది ఎలక్ట్రిషన్ అక్రమ నిర్మాణాలు లేదా షెడ్‌ల ఎక్కడ ఉన్న తానే ఉంటాడు...**

**తాను ఒక అధికారి కాదు లేదా టౌన్ ప్లానింగ్ సెక్షన్ కూడా కాదు ...**

**కొంపల్లి మున్సిపల్ లో నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా వివరిస్తున్నాడ...**

**దూలపల్లి డివిజన్‌లో అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం?**

**అధికారుల తీరుపై స్థానికుల ఆందోళన...**



కుత్బుల్లాపూర్ , (ది క్రైమ్ న్యూస్) కొంపల్లి, ఆగస్టు 17: దూలపల్లి డివిజన్‌లోని 134, 135 సర్వే నంబర్ల పరిధిలో అనుమతులు లేకుండానే భారీ షెడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు ఉన్నాయా? లేదా? అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా ఇంత పెద్ద ఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణ పనుల తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను స్థానికులు సంప్రదించగా.. నిర్మాణ పనులను పూర్తిగా పరిశీలించిన అనంతరం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు సమాచారం. వెంటనే నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, టౌన్ ప్లానింగ్ నిబంధనలను పరిశీలించి, ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, కొంపల్లి మున్సిపాలిటీలో భవన నిర్మాణ అనుమతుల పరిశీలన టౌన్ ప్లానింగ్ విభాగం పరిధిలో ఉంటుంది.

# చదువుకోడానికి వచ్చి శవమయ్యాడు.

**మృతుడు మంచిర్యాల్ జిల్లాకు చెందిన విద్యార్థిగా గుర్తించిన పోలీసులు.**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.**



మహేశ్వరం ఆగస్టు 20, (ది క్రైమ్ న్యూస్) : మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ విద్యార్థి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మంచిర్యాల్ జిల్లా కేంద్రానికి చెందిన సుప్రతిక్ (16) మహేశ్వరం మండల కేంద్రంలోని ఓ హాస్టల్ లో ఉంటూ పాలిటెక్నిక్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గురువారం మధ్యాహ్నం సమయంలో కేసీ తండా సమీపంలోని కొత్వాల్ చెరువు లో ఐదుగురు స్నేహితులతో కలిసి ఈత కొట్టడానికి వెళ్లారు ఈ క్రమంలోనే తోటి విద్యార్థులు ఈత కొడుతుండడంతో ఇతను కూడా ఈత కొట్టాలనే ఉద్దేశంతో చెరువులోకి దిగాడు. ప్రమాదవశాత్తు లోతైన ప్రదేశంలో దిగడంతో మృతుడికి ఈత రాకపోవడంతో తోటి స్నేహితులు గమనించి విద్యార్థిని బయటికి లాగడంతో అప్పటికే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సుప్రతిక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సంపాదకీయం

## ధరల పెరుగుదలను కంట్రోల్ చేసేదెవరు?

దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ధరలతో సామాన్యులు అల్లాడి పోతున్నారు. అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల కట్టడికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఈ వ్యవహారం తమ పరిధిలో లేదన్నరీతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. సొంత ఎజెండాలను ముందుకేసుకుని నడుస్తున్నాయి. ప్రజలు ఏమయితేనేమీ అన్న భావనలో పాలకుల తీరు ఉంది. ఎన్నికలప్పుడు మేనేజ్ చేయడం నేర్చుకున్న వారు ఆ తరవాత ప్రజలను పట్టించుకోవడం లేదు. ఎదుటి పార్టీలను బురిడీ కొట్టించడం, నానాయాగీ చేయడం తప్ప పాలన కట్టుతప్పి పోతోంది. ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఫైన్ రైస్ కిలో బియ్యం ధర 80 రూపాయలకు చేరింది. ఈ ధరలు మరింత పెరుగుతాయని, వందకు చేరుకుంటుందని అంటున్నారు. ఎల్‌నినోతో ఉత్పత్తి తగ్గిందన్న సాకుతో ధరలు పెంచేశారు. అలాగే ఉప్పులు పప్పులు, నూనెల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. మందుల ధరలు కూడా గుట్టుచప్పుడు కాకుండా పెంచేస్తున్నారు. ఇవన్నీ ఎవరి పరిధిలో ఉందో ప్రజలకు తెలియడం లేదు. ఇక కూరగాయల ధరలు కూడా 60 నుంచి వంద వరకు పలుకుతున్నాయి. అయితే ఎపిలో సబ్సిడీ బియ్యం పథకం ప్రారంభించారు. ఇది పెద్దగా ప్రజామోదం పొందలేదు. పాలకులు సొంత ఎజెండాతో, పార్టీ పరంగా విమర్శలు, ప్రతి విమర్శలతో బిజీగా ఉన్నారు. ఎపిలో అప్పుడే ఎన్నికలు వచ్చాయా అన్న రీతిలో వైకాపా, టిడిపి కూటమి పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ నడుస్తున్నా అందులో ధరలపై ఎజెండా లేదు. తెలంగాణలో 22ఎ వ్యవహారం ముదిరింది. ప్రజలను రోడ్డుకీడ్చిన రేవంత్ సర్కార్ వారి నుంచి భూములను లాక్కునే ప్రయత్నంలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రులంతా వసూళ్లలో పడ్డారని, 30 శాతం కమిషన్ ప్రభుత్వం అని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. బిఆర్ఎస్‌ను విమర్శించడంలో కాంగ్రెస్ బిజీగా ఉంది. ఇక బిజెపి వందేమాతరం, డీలిమిటేషన్, కొత్త కార్యవర్గం కూర్పుతో బిజీగా ఉంది. కాంగ్రెస్ పార్టీ బిజెపిని విమర్శించడం, యువతకు క్షమాపణలు చెప్పండి అన్న పనిలో పడింది. మొత్తంగా దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ సొంద ఎజెండాతో నడుస్తున్నాయి. అందువల్ల ధరల దాడి వాటికి పట్టడం లేదు. బిజెపి అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా ఈ వ్యవహారాలను చూడడం లేదు. పార్టీలో కొత్త కార్యవర్గం, రానున్న పలు రాష్ట్రాల ఎన్నికలతో తలమునకలుగా ఉంది. తాజాగా నియమించిన నితిన్ నబీన్ టీమ్‌లో మళ్లీ రామ్ మాధవ్‌కు చోటు కల్పించారు.దాదాపు ఆరు సంవత్సరాలుగా బీజేపీకి దూరంగా ఉన్న సిద్దాంతకర్త రామ్ మాధవ్‌కు ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించగా,14 మంది ఉపాధ్యక్షుల్లో 11 మంది, 18 మంది ప్రధాన కార్యదర్శుల్లో 11 మందికి 'సంఘ్' వాసనలు ఉన్నాయని అంటున్నారు. ఎలాంటి సమాచారాన్ని అయినా సత్వరం ప్రచారం చేయగల, ప్రత్యర్థులపై శక్తి సామర్థ్యాలున్న ఐటీ సెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయను 11సంవత్సరాల తర్వాత ఆ పదవి నుంచి తొలగించడం, దుందుడుకు భాషను ప్రయోగించే తేజస్వి సూర్యలాంటి వారిని తప్పించడం వంటివి జరిగాయి. ఒకప్పుడు వెంకయ్య, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, అనంతకుమార్ తదితర దిగ్గజ నేతలతో అలరారిన పార్టీ ఇప్పుడు పేలవంగా తయారవుతోంది. నితీన్ నబీ అధ్యక్షుడు అయ్యాక పార్టీ పెద్దగా ప్రభావశీలంగా కనిపించడం లేదు. గడచిన 12 సంవత్సరాల్లో సాధించిన విజయాలు చెప్పుకోవడానికి ఎప్పుడూ మోడీ ముందుంటారు. అయితే అందులో ధరలు తగ్గించగలిగామని ఎప్పుడూ చెప్పలేదు. ధరలపై సమీక్షకు పెద్దగా సమయం కేటాయించ లేదు. తాజాగా ఇప్పుడు దిమాగీ నక్సల్స్ మాటతో మళ్లీ కొత్త చర్చ లేపారు. అయితే మోదీ ఆ పదానికి నిర్వచనం ఇవ్వలేదు. 12 ఏళ్లు నిరాఘాటంగా పాలించిన అనుభవంతో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పెద్దగా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కేవలం ఎన్నికలు, గెలుపు అన్న ధోరణిలో పాలన సాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిశీలిస్తే పాలక పార్టీలు ఏవీ కూడా ధరల గురించి మాట్లాడడం లేదు. 80కి కిలో బియ్యం కొనడమెలా ఆలోచించడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరుగుతున్నాయా లేదా అన్నది చూసుకుంటూ మురిసిపోతున్నారు. ప్రజల విషయంలో ఇప్పటికైనా ఆలోచన చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టడమెలా అన్నదానిపై దృష్టి సారించాలి. లేకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యంగా మార్కెట్ మారిపోవడం ఖాయం.

# యువతరం.. సరికొత్త ఆలోచన కెరటం



దేశంలో సంచలనం సృష్టించిన విద్యార్థి, యువజనోద్యమాల తర్వాతయినా తెలంగాణ యువతరం రాజకీయ ఆలోచనల్లో మార్పు వస్తుందా? పట్టభద్రుల నియోజకవర్గాలకు జరగాల్సిన ఎన్నికలకు పూర్వరంగం సిద్ధమవుతున్న తరుణంలో అందరి దృష్టీ యువతరం వైపు వెళుతోంది. ఇప్పుడి ప్పుడే తెలంగాణ యువత ఆలోచనల్లో మార్పు చోటు చేసుకుంటున్నట్టు ఇటీవలి పరిణామాలు, తాజా సర్వేల్లోనూ వ్యక్తమవుతోంది. ఇదే స్వభావం దేశమంతటికీ విస్తరించి సాధారణ ఎన్నికల నాటికి ఓ నిండుతనాన్ని సంతరించుకుంటే దేశ ఎన్నికల రాజకీయాల్లోనూ మార్పులకు వాకిళ్లు తెరచినట్టే! ఎన్నికల్లో ప్రజాభిప్రాయాన్ని ఎక్కువ ప్రభావితం చేస్తున్న డబ్బు, మద్యం, మత- కుల భావోద్వేగాల స్థానంలో యువత 'ఆలోచన'కు తావు దొరుకుతుందా? అన్నది ప్రశ్న. సగటు మనిషి ఆలోచనే ఎన్నికల్లో ఓటు నిర్ణయాన్ని ప్రభావితం చేయగలిగితే ప్రజాస్వామ్యానికి అంతకన్నా మేలు మరేముంటుంది? ప్రొఫెసర్ నాగేశ్వర్, తీన్మార్ మల్లన్న లాంటి ప్రజాక్షేత్రం నుంచి వచ్చిన వారిని పట్టభద్రుల ఎంఎల్‌సిలుగా ఎన్నుకున్న చరిత్ర తెలంగాణకుంది. 'ఇవాల్టి యువతే రేపటి నాయకులు' అన్న నల్లసూరీడు నెల్సన్ మండేలా మాటలు అక్షర సత్యాలు. చైతన్యం కొరవడి వారు మౌనంగా అన్నీ భరిస్తున్నంత కాలం మన రాజకీయ వ్యవస్థ ఇష్టానుసారంగా యువతపై స్వారీ చేసింది. సంఖ్యాపరంగా కూడా బలమైన శక్తి అయిన ఈ దేశపు యువతను పాలకులు మొదట లక్ష్యపెట్టలేదు. 35 యేళ్ల లోపువారి జనాభా 65 శాతం ఉన్నా, రాజకీయ పార్టీ నేతల ప్రసంగాల్లో తప్ప వారి మెదడులో, ఆలోచనల్లో యువతకు చోటే దక్కలేదు. కానీ, యువతరం ఒక్కసారి జూలు విదిల్చి, గొంతెత్తి, స్థిరంగా నిలబడి హూంకరిస్తే పెత్తందారీ రాజకీయ వ్యవస్థ తోకముడిచింది. 'నీట్' పేపర్ల లీక్ నేపథ్యంలో.. పరీక్ష పద్ధతులు, విద్యా విధానాల్లో సంస్కరణలు, పాలకుల జవాబుదారీతనం కోరుతూ యువత ఉద్యమించి ఏలినవారిని నేలకు దించింది. పుష్కరకాలం కేంద్ర పాలనలో లేనిది, ఒక మంత్రి జనం ఒత్తిడికి తలొగ్గి రాజీనామా చేయాల్సి వచ్చింది. 'కాక్రోచ్' నిరసనలు ఆరంభించి, జంతర్‌మంతర్ వేదికగా ఉద్యమాన్ని బలోపేతం చేసి, డిమాండ్లన్నీ నెరవేర్చుకున్న యువసత్తువకు జడుసుకుంది. ఒక్క దెబ్బకు 'జీ హుజూర్ జెన్-జీ' అంటూ 'నాయకత్వం' గొంతు సవరించుకుంది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులు.. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చేసిన ప్రసంగాలన్నిటా 'జెన్-జీ' కేంద్ర బిందువయింది. ఏకంగా ఎర్రకోట నుంచి యేటా కోటి మంది యువకులకు కృత్రిమ మేధ (ఎఐ)లో శిక్షణ ఇప్పిస్తామనే హామీ పెగులుకొని వచ్చింది. ఈ దేశపు యువతరం తమ ఆలోచనలకు పదునుపెట్టి, ఎన్నికల ప్రక్రియను, ఫలితాల సరళిని ప్రభావితం చేస్తే.. వారికిక ఎదురుండదు. అంతటా వారి మాట చెల్లుబాటవుతుంది. ఇతరుల్ని సంప్రదిస్తాం, వింటాం, సమాలోచన చేస్తాం అన్న 21 శాతం మందిలో కూడా అత్యధికుల మొగ్గు కుటుంబ సభ్యులు, స్నేహితుల వైపే ఉంది. ‽ాశ్రీంశీ =ఘ్రుం - ఈ అర్థరహిత యుద్ధం ఆగదా? యువత ఆలోచనల్ని ప్రతిబింబించే మరో అంశం బరిలోని అభ్యర్థుల్ని ఎంపిక చేసుకునే పద్ధతి. ఓటు వేసేటప్పుడు అభ్యర్థి గుణగణాలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని 39 శాతం మంది పట్టభద్రులు తెలిపారు. మరో 36 శాతం మంది పార్టీని బట్టి నిర్ణయిస్తామన్నారు. ఇక కులం ప్రాతిపదికగా (12 శాతం), డబ్బు పరంగా (5 శాతం), మతం బట్టి (2 శాతం) అభ్యర్థిని ఎంచుకుంటామన్నవారు తక్కువ శాతమే! ఈ అంశాలన్నీ కలగలిసి ప్రభావితం చేస్తాయన్నవారు 6 శాతం వరకున్నారు. ప్రవేశ పరీక్షల విధానంలో లోపాలు, విద్యావ్యవస్థలోని అవకతవకలు కూడా యువత ఉద్యోగ-, ఉపాధి అవకాశాల్ని దెబ్బతీస్తున్నాయనే భావన తెలంగాణ యువతలోనూ ఉంది. ఇదే అంశంతో ఇటీవలి 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆవిర్భావం, ఉవ్వెత్తున ఎగిసిన విద్యార్థి- యువత ఉద్యమ ప్రభావం తమ ఆలోచనలపై ఉన్నట్టు పట్టభద్రులైన తెలంగాణ యువత భావిస్తున్నారు. అందుకే, ఆ ఉద్యమం వల్ల తమ రాజకీయ ఆలోచల్లో గణనీయమైన మార్పు వచ్చిందని 18 శాతం మంది పేర్కొంటే, ఎంతో కొంత మార్పును తెచ్చిందని 36 శాతం (మొత్తం కలిసి 54%) మంది పేర్కొనడం విశేషం. సదరు ఉద్యమం లేవనెత్తిన మౌలికాంశాలు తమను ప్రభావితం చేశాయని, తాము తీసుకోబోయే ఓటు నిర్ణయంపైన వాటి ప్రభావం ఉంటుందని 62 శాతం మంది పట్టభద్రులు పేర్కొన్నారు. యువత తాజా ఆలోచనా ధోరణి ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తే రాజకీయ పక్షాలు వాటిని ఎలా పరిగణిస్తాయి? ఎట్లా స్వీకరిస్తాయి? అన్నది వేచి చూడాల్సిందే! లోగడ ఎపి పట్టభద్రుల ఎన్నికల్లో ఫలితాలు, అంతకు ముందరి అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో తమకు లభించిన ఘన విజయానికి భిన్నంగా వచ్చినపుడు వైఎస్ఆర్‌సిపి ముఖ్యనాయకుడొకరు విచిత్రంగా స్పందించారు. 'ఈ ఎన్నికల్లో ఓటర్లైనవారు అసలు మా వాళ్లు కాదులే!' అనడం పాత్రికేయులతోపాటు పలువురిని విస్మయానికి గురిచేసింది. సంఖ్య ఎంత తక్కువున్నా, పట్టభద్రులు సమాజానికి ప్రతినిధులు కాకుండా పోతారా? పార్టీలూ గుర్తెరగాలి తెలంగాణ యువతరం ఆలోచనా సరళిలో మార్పును ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీలు గుర్తెరగాలి. ఆ మేర తమ ఆలోచన, రాజకీయ పంథా, వ్యూహాలను వారు పునర్నిర్వచించుకోవాలి. తమ అనుబంధ విభాగాల్ని బలోపేతం చేసుకోవాలి. నెలన్నర పాటు ఢిల్లీ కేంద్రకంగా, దేశ వ్యాప్తంగా అంత పెద్ద ఉద్యమం జరిగితే రాజకీయ పార్టీల అనుబంధ విద్యార్థి, యువజన విభాగాల ప్రభావమే లేదు. యువజనుల ఆలోచనల్ని ప్రభావితం చేయడం సంగతలా ఉంచి తమ ఉనికి కోసం అవి పోరాడే పరిస్థితి! ప్రవాస భారతీయుల సంస్థ (డయల్ యువర్ విలేజ్) స్థానికంగా ఉన్న ఎంవి ఫౌండేషన్ వంటి సంస్థలతో కలిసి సర్కారు బడుల్లో సంస్కరణల కోసం 'పోస్ట్ కార్డ్' ఉద్యమం నడిపితే స్థానికి యువజన సంఘాలు, పార్టీల అనుబంధ విభాగాలు ఏం చేస్తున్నట్టు? టీచర్ పోస్టుల ఖాళీలు, తరగతి గదుల లేమి, మంచినీరు, టాయిలెట్స్, లైబ్రరీలు, ల్యాబ్స్, క్రీడా పరికరాల వంటి మౌలిక వసతులు కల్పించాలని, అందుకు ప్రభుత్వానికి నిర్దిష్ట ఆదేశాలివ్వాలని కోరుతూ 20 వేల మంది తెలంగాణ సర్కారు బడుల విద్యార్థులు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఉత్తరాలు రాశారు. అదో 'ఉత్తరాల ఉద్యమం'! తమ నిరసన, వినతి కూడిన ఉత్తరాలను సుమోటోగా ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) గా స్వీకరించి, కేసు విచారణ జరపాలని వారా ఉత్తరాల్లో సిజెను కోరారు.

## వందేమాతరంపై రాజకీయ వివాదం

**కాంగ్రెస్ తీరును ఎండగట్టిన బిజెపి**

**కొత్త ముస్లింలీగ్ పార్టీ అంటూ నితిని నబీన్ విమర్శలు**

న్యూఢిల్లీ : జాతీయ గేయం 'వందే మాతరం' విషయంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ వివాదం మరింత ముదిరింది. పార్టీ కార్యక్రమాల్లో వందే మాతరంలోని తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలన్న తమ 1937 నాటి నిర్ణయానికే కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. మరోవైపు కాంగ్రెస్ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ నిర్ణయం ఆ పార్టీ దేశభక్తి, దేశం పట్ల విధేయతపై ప్రశ్నలు లేవనెత్తు తోందని ఆరోపించింది. వందేమాతరం తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని నిర్ణయించిన కాంగ్రెస్‌పై భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్ర విమర్శలు చేశారు. ఓట్ల కోసం కాంగ్రెస్ 'కొత్త ముస్లిం లీగ్'గా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో తీవ్రస్థాయిలో స్పందించారు. వందేమాతరాన్ని అవమానించడం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను అవమానించడమేనని మండిపడ్డారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ బుధవారం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పుబట్టారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న తీర్మానాన్ని అనుసరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. ఇకపై పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని స్పష్టం చేసింది. ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం పూర్తి రూపాన్ని ఆలపించే విషయంలో చోటుచేసుకున్న వివాదాన్ని నబీన్ పరోక్షంగా ప్రస్తావించారు. వందేమాతరంపై తన వైఖరిని కాంగ్రెస్ తీర్మానం రూపంలో అధికారికం చేసిందన్నారు. ఓటు బ్యాంకు కోసం దేశ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పదేపదే తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ సమర్థన కాదని, ఓటు బ్యాంకు రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది మాట్లాడుతూ.. వందే మాతరం విషయంలో కాంగ్రెస్ వైఖరి ఆ పార్టీ దేశభక్తి, దేశం పట్ల విధేయతపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శించారు. స్వాతంత్య్ర ఉద్యమానికి తామే వారసులమని చెప్పుకునే కాంగ్రెస్ ఇప్పుడు జాతీయ గేయాన్ని పూర్తిగా గౌరవించేందుకు ఎందుకు సిద్ధంగా లేదని ఆయన ప్రశ్నించారు.

## పాకిస్థాన్‌లో దారుణ ఘటన

**యూట్యూబర్ ను కాల్చి చంపిన దుండుగులు**


లాహోర్,ఆగస్ట్20 : పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ టిక్‌టాకర్, యూట్యూబర్ షమ్సో బీబీ దారుణ హత్యకు గురయ్యారు. 28 ఏళ్ల ఈ యువతికి టిక్‌టాక్‌లో 1.3 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఆగస్టు 14న టాక్సిలా నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. షమ్సో తన సోదరుడు, సోదరితో కలిసి కారులో వెళ్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి కాల్పులు జరిపారు. మృతురాలి తండ్రి ఫజల్ సాహిబ్‌జాదా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. కాశిఫ్ అనే వ్యక్తి షమ్సోకు ఫోన్ చేసి ఇంటి నుంచి బయటకు రావాలని చెప్పాడు. దీంతో ఆమె తన చెల్లి, తమ్ముడితో కలిసి కారులో బయటకు వచ్చారు. కాసేపటికే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి షమ్సో ప్రయాణిస్తున్న కారును అడ్డగించారు. ఆ వెంటనే తుపాకీతో కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో షమ్సో బీబీ మెడలోకి బు÷-లలెట్ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే ప్రమాదంలో షమ్సో బీబీ సోదరి అసీమా కూడా తీవ్రంగా గాయపడింది. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు. అయితే నిందితులకు షమ్సోబీబీకి సంబంధించిన సమాచారం అందించినట్లు అనుమానిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. హత్యపై రావల్పిండి పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. షమ్సో బీబీ హత్యకు ఆమె నిర్వహిస్తున్న సోషల్ మీడియా కార్యకలాపాలు కారణం కాదని, ఆర్థిక వివాదమే కారణమై ఉండొచ్చని ఆమె కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కౌసర్, జావేద్ అలియాస్ షాహీన్‌తో షమ్సోకు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని తండ్రి పోలీసులకు తెలిపారు. 2026 మార్చిలో టిక్‌టాక్ క్రియేటర్ సనా జావేద్ అనే యువతి కూడా ఇస్లామాబాద్‌లో ఇదే తరహాలో హత్యకు గురయ్యారు.

## భారీగా పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,ఆగస్ట్20 : అమెరికా ట్రెజరీ బాండ్ దిగుబడులు తగ్గడం, డాలర్ బలహీనపడటం వంటి కారణాలతో దేశీయంగా బంగారం ధరలు భారీ పెరుగుదల నమోదు చేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై మార్కెట్ అంచనాలు కూడా బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,270గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే రూ.4300 మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,46,000గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే రూ.3950 మేర పెరిగింది. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి.

## సమదృష్టి సాధ్యమా?

చరాచర ప్రకృతిలోని సకల జీవులను తనతో సమంగా భావిస్తూ, తనలో దర్శిస్తూ, ఇతరుల కష్టసుఖాలకు సహృదయంతో స్పందించేవారిని, పరమ యోగులుగా పరిగణిస్తాను' అంటాడు కృష్ణపరమాత్మ. వ్యక్తి ఎలాగైతే శరీరంలోని అవయవాలను తనవిగా భావిస్తూ అన్నిటినీ సమానంగా ఆదరిస్తాడో, అలాగే తన అంశ అయిన అన్ని జీవరాసులనూ పరమాత్మ సమంగానే చూస్తాడు. పరమాత్మలాగే పరమయోగులూ ప్రపంచంలోని ప్రతి జీవినీ సమదృష్టితో దర్శిస్తారు. జీవకోటీ శ్రేయస్కరమైన మార్గంలో తరించాలనీ తపిస్తారు. 'సమం పశ్యతి' అంటే సమదర్శనం. సృష్టిలో ఒకే విధంగా జనించని అందరినీ సమంగా దర్శించడం సాధ్యమా? ఒక్కొక్కరి బలాలు, బలహీనతలు వేరువేరుగా ఉంటాయి. అలాంటప్పుడు అం దరినీ సమదృష్టితో ఆదరించాలి అనడం వినడానికి బాగుంటుందేమో కాని ఆచరణలో సాధ్యమా? నిజానికది చూసేవారి దృష్టికోణమే కాని, చూడబడేవారికి సంబంధించినది కాదు! కాబట్టి అసాధ్యం కాదు.. సాధన చేస్తే సమదృష్టి అలవడడం జరుగుతుంది. వ్యక్తిలో భౌతిక ఆధ్యాత్మిక పార్శ్వాలలో జాత్యంతరీకరణ జరగాలి. జాతి అంటే స్థాయి. నిజానికి వ్యక్తుల సాధనలో వారి స్థాయిని బట్టి వారి దృష్టి పరిణతి చెందుతుంది. భౌతిక దృష్టికోణంతో పరిశీలిస్తే.. 'నేను నాది, నీవు నీది' అనే భేదభావం కలుగుతుంది. స్థాయి కొంత ఉన్నతమైతే ఎదుటివారిని భౌతికంగా కాకుండా ఆత్మగా భావిస్తాం. భేదమనేది భౌతికమే కాని ఆత్మపరంగా లేదనే సత్యం అవగతమైతే జాతి మత స్థాయి భేదాలకు ప్రాధాన్యం లేకుండా అందరినీ ఒకే దృష్టితో చూస్తాం. స్థాయిని మరింత పెంచుకున్న సాధకులు అందరిలోనూ పరమాత్మను దర్శించగలుగుతారు. అయితే వారు కూడా భౌతిక జగత్తును పట్టించుకుంటారు.. కాకపోతే ఫలితాలపై ఉదాసీన వైఖరితో కర్మలను ఆచరిస్తారు. సమాజంలో మంచిని మాత్రమే స్వీకరించి చెడును వదిలేస్తారు. పరమయోగులు అత్యున్నత స్థాయికి చెందినవారు.



ఆధ్యాత్మికం

# నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

● నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి ● సిపిఎం నాయకులు కల్లెపల్లి అశోక్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చాయని, ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, డీఎస్సీ, పోలీస్ తదితర ఉద్యోగ నియామకాలను నిర్ణీత కాలపట్టిక ప్రకారం చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి అమలు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ నోటిఫికేషన్లలో జాప్యం కారణంగా వయోపరిమితి కోల్పోయిన అభ్యర్థులకు ప్రత్యేక వయోపరిమితి సడలింపు కల్పించాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతి సంవత్సరం ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రైల్వేలు, బ్యాంకులు, పోస్టల్, రక్షణ రంగం, కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామక పరీక్షల్లో పేపర్ లీకేజీలు, అవకతవకలను అరికట్టి నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని అశోక్ కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నిరుద్యోగుల సమస్యలు, ప్రభుత్వాల హామీల అమలుకు సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో మరింత విస్తృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపెల్లి రవీందర్, జి.జ్యోతి, జిల్లాల ప్రశాంత్, మొదంపల్లి శ్రావణ్, ఆర్ల సందీప్, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి నవీన్, ఆదికృష్ణ బర్లా రాకేష్, సూరజ్, రాహుల్, లక్ష్మణ్, మారుతీ, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు

● సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసమే ప్రజా చైతన్య యాత్ర ● సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య







**మహేశ్వరం ఆగస్టు 20, (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర నాలుగో రోజు మహేశ్వరం నియోజకవర్గ పరిధి తుక్కుగూడలో కొనసాగింది ఈ సందర్భంగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రణించడంలో ఎందుకు విఫలమవుతుందో ప్రజలకు చెప్పాలన్నారు. గ్యాస్ తో పాటు పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు పెరిగి దాని ప్రభావం ప్రతి కుటుంబం పడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపొందించడం ద్వారా దేశ సంపదను కొంత మంది చేతుల్లోకి కేంద్రీకరిస్తున్నారని ఆరోపించారు. ఉపాధి అవకాశాలు పెంచుతామని చెప్పిన కేంద్రం యువతకు స్థిరమైన ఉద్యోగాలు కల్పించడంలో ఎందుకు విఫలమైందో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యతన ఇవ్వడం సరికాదన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ప్రజా చైతన్య యాత్ర లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి దత్తు నాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, బి కే ఎం యు జిల్లా కార్యదర్శి బుద్ధుల జంగయ్య, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ప్రభు లింగం, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి పి శివకుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పామిడి వంశీ వర్ధన్ రెడ్డి, పల్నాటి యాదయ్య, పి దేవేంద్ర గౌడ్, మండల సలహా బ్రహ్మచారి, రమేష్, ఎన్ యాదగిరి, పి యాదయ్య, కే రాజు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన సీడ్స్ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి నష్టపోయా ..

● పంట నష్టపరిహారం ఇప్పించండి సారు... ఆరు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు

● రూ.1.50 లక్షలే చెల్లించారు ●మిగిలిన రూ.4.50 లక్షలు ఇప్పించాలని రైతు వేడుకోలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆడ మగ వరి సాగుతో అత్యధిక లాభాలు వస్తాయని ఆశ పెట్టిన విత్తన సీడ్స్ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి ఆర్థికంగా నష్టపోయా దయచేసి పంట నష్టపరిహారం ఇప్పించండి సారు అంటూ అధికారులను అన్నదాత వేడుకుంటున్నాడు. పంట నష్టపరిహారం కింద రూ.6 లక్షలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన విత్తన కంపెనీ ప్రతినిధులు ఇప్పటి వరకు రూ.1.50 లక్షలు మాత్రమే చెల్లించారని, మిగిలిన రూ.4.50 లక్షలు ఇప్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉప్పటపల్లి గ్రామానికి చెందిన రైతు ముస్క బుచ్చయ్య కోరారు. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పటపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 947లో 8 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని 'దయాల్ సీడ్స్' కంపెనీకి చెందిన అడమగ వరి విత్తనాలతో పంట సాగు చేశారు. కంపెనీ ప్రతినిధులు జి.ఎం. తిరుపతి, రాజ్‌కుమార్ సమక్షంలో పంట సాగు చేసినట్లు తెలిపారు. కంపెనీ ఏజెంట్ శివ మంచి దిగుబడి వస్తుందని హామీ ఇవ్వడంతో సాగుకు ముందుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. అయితే పంట పూత దశకు చేరుకున్న సమయంలో మగ పుష్పాల నుంచి పుప్పొడి రాకపోవడంతో పంట దిగుబడి దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ విషయాన్ని కంపెనీ ఏజెంట్ శివ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని బుచ్చయ్య ఆరోపించారు. అనంతరం పంట నష్టాన్ని గుర్తించిన కంపెనీ ప్రతినిధులు ఎకరాకు రూ.75 వేల చొప్పున 8 ఎకరాలకు మొత్తం రూ.6 లక్షల పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఐతే హామీ ఇచ్చిన మొత్తంలో ఇప్పటి వరకు కేవలం రూ.1.50 లక్షలు మాత్రమే చెల్లించారని, ఇంకా రూ.4.50 లక్షలు బకాయిగా ఉన్నాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన పరిహారం కోసం కంపెనీ ప్రతినిధులు జి.ఎం. తిరుపతి, రాజ్‌కుమార్, శివకుమార్‌లను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందించడం లేదని తెలిపారు. పంట సాగు కోసం విత్తనాలు, ఎరువులు, ఇతర పెట్టుబడుల కోసం అప్పులు చేయడంతో ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని బుజ్జయ్య పేర్కొన్నారు. నష్టపరిహారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అలాగే సుల్తానాబాద్ సీఐకి వినతిపత్రం అందజేయగా, ఫిర్యాదును కాల్వశ్రీరాంపూర్ ఎస్సైకి బదిలీ చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ అక్కడ కూడా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, కాల్వశ్రీరాంపూర్ ఎస్సై స్పందించి కంపెనీ ప్రతినిధులను పిలిపించి తనకు రావాల్సిన రూ.4.50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని బుచ్చయ్య కోరారు. తనకు న్యాయం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇతర రైతులు ఇలాంటి పరిస్థితులకు గురికాకుండా 'దయాల్ సీడ్స్' యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్







**కరీంనగర్ టౌన్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):** గ్రాండ్ పేరెంట్స్ నుండి చాలా విషయాలు నేర్చుకునేటివి చాలా ఉంటాయని ప్రత్యేకంగా అభివృద్ధి చెందినటువంటి విషయాలను చాలా స్పష్టంగా తెలుసుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వినూత్నంగా ఏర్పాటు చేసినటువంటి గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని చాలా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ నుండి ఎన్నో విషయాలు నేర్చుకునేటి ఉంటాయని ప్రత్యేకంగా కుటుంబంలో వ్యవహరించే విధానం , లక్ష్యాలను సాధించే మార్గాలను తెలుసుకొని అవలంబించాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రాండ్ పేరెంట్స్ ను ఆదర్శంగా తీసుకోవాలని, వారి తెలిపిన విషయాలను తూచా తప్పకుండా అమలుపరిచి అగ్రగామిగా ఉండాలని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ కి అనేక వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రాండ్ పేరెంట్స్ వాళ్ళ వయసును మర్చిపోయి క్రీడల్లో పాల్గొని వాణి ఆనందాన్ని రెట్టింపు చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు ఆలోచింపచేసాయి. అనేక అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ని సాదరంగా సన్మానించి, అభినందించి భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టి గ్రాండ్ పేరెంట్స్ లో నూతన ఉత్సాహాన్ని నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

-పిల్లలకు విద్య బుద్ధులు నేర్పే క్రమంలో గట్టిగ మందలించిన రూపరెడ్డి హత్య-రూప రెడ్డి ఆత్మకు శాంతి కలగాలి - హత్యకు నిరసనగా రేపు పాఠశాలకు సెలవు



**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** జై గురుభ్యోనమః సమాజానికి దిశా నిర్దేశం చేసి బావి భారత పౌరలను దేశానికి అందించే కఠినమైన గురుతర బాధ్యతను మోసే గురువులకు నేటి సమాజములో అడుగడున అవమానాలే అయినా భరిస్తూ సమాజహితమే తమ సంతోషంగా జీవిస్తున్న గురువుల యొక్క జీవితాలు బుగ్గిపాలవుతున్న సంఘటనలు అనేకం అందులోనే జరిగిన మరో దారుణం నల్గొండ జిల్లా నాగార్జున స్కూల్ లో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న రూప రెడ్డి హత్య ఉదంతం, పిల్లలకు విద్య బుద్ధులు నేర్పే క్రమంలో గట్టిగ మందలించిన రూపరెడ్డి పై అదే పాఠశాలలో చదివే 10 వ తరగతి విద్యార్థులే దాడి చేసి ఆమెను దారుణంగా హత్య చేయడం దిగ్భ్రాంతికార సంఘటన సమాజంలో గురువు పాత్రను మరోసారి అవహేళన చేసినట్టు ఉందని పలువురు మేధావులు వాపోతున్నారు,. ఇలాంటి సంఘటనలు భవిషత్తులో జరగకుండా ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలకు గురువు యొక్క ప్రాముఖ్యత, గొప్పతనాన్ని తెలియజేస్తూ ప్రతి వ్యక్తి ఈలాంటి సంఘటనలు ఖండిచాలని కోరుతూ రూప రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని రామగిరి మండలంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదే విధంగా ఈ హత్యకు నిరసనగా రేపు పాఠశాలకు సెలవు ప్రకటించడం జరిగింది.

# 108 అంబులెన్స్‌లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



**మహేశ్వరం ఆగస్టు 20, (ది క్రైమ్ న్యూస్):** మహేశ్వరం మండలం పరిధిలోని రావిరాల గ్రామానికి చెందిన ధనలక్ష్మి పురిటి నొప్పులతో 108కు కాల్ చేశారు. హుటాహుటిన స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది రావిరాల గ్రామానికి చేరుకొని ధనలక్ష్మిని అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఈ ఆర్ సి పి డాక్టర్ మనీష్ సూచన మేరకు 108 టెక్నీషియన్ శరత్ పైలట్ బాలకృష్ణ బాధితురాలికి నార్మల్ ప్రసవం చేశారు. అనంతరం నగరంలోని కోటి గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్లో మరింత మెరుగైన చికిత్స నిమిత్తం అడ్మిట్ చేశారు. బాధిత కుటుంబం అంబులెన్స్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రమాద బాధిత కుటుంబానికి బీజేపీ నేత నల్ల మనోహర్ రెడ్డి ఆర్థిక సహాయం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మూడు రోజుల క్రితం గంగా స్నానానికి వెళ్లి తిరిగి వస్తుండగా బసంత్‌నగర్ రహదారిపై లారీ ఢీకొనడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో చికురాయి గ్రామానికి చెందిన పినకాశి సతీష్, స్వప్న, విక్కి గాయపడ్డారు. ప్రస్తుతం వారు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి వైద్య ఖర్చులు భారీగా అవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి మానవతా దృక్పథంతో ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని, భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రమాద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన నల్ల మనోహర్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నీరుకొండ సుశీలమ్మ దశదిన కర్మకు నివాళులు



**మేడ్చల్, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో గురువారం ఉప్పల్ నియోజకవర్గ టీటీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్‌బాబు మాతృమూర్తి నీరుకొండ సుశీలమ్మ దశదిన కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రేగళ్ల సతీష్‌రెడ్డి, పెద్దాపురం కుమార్‌స్వామి, చిందం బాలనరసింహ, సింగం రాజు, ముదిగొండ పాండు, రామ్మోహన్‌రావు, అతిథి రాజు, నీరుకొండ ప్రసాద్ తదితరులు పాల్గొని సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# టిఆర్పిలో చేరిన కొండపలకల బిజేపి ఉపసర్పంచ్ టిఆర్పి విధానాలు నచ్చే చేరానన్న భాను చందర్...



**మానకొండూర్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కొండపల్కలకు చెందిన బిజేపి ఉపసర్పంచ్ వాసాల భాను చందర్ బిజేపిని వీడి టిఆర్పిలో చేరారు. టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను గురువారం హైదరాబాద్లో కలువగా మల్లన్న భాను చందర్ కు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జరుగుతున్న అన్యాయాలపై నిరంతరం ప్రశ్నిస్తూ, రాష్ట్ర ప్రజల పక్షాన బాధ్యతాయుతంగా ప్రశ్నించే గొంతుకగా సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న విధానాలు తనను ఎంతగానో ఆకర్షించాయని భాను చందర్ తెలిపారు. పదవుల కోసం కాకుండా ప్రజల హక్కుల కోసం పనిచేసే తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, కొండపల్కలలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల హక్కుల కోసం పాటుపడి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని భాను చందర్ తెలిపారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం నిరంతరం ప్రజల పక్షాన టిఆర్పి పార్టీ పోరాడుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తూ రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేస్తూ ప్రశ్నించే నాయకత్వం వైపు ఆకర్షితుడై భాను చందర్ టిఆర్పిలో చేరడంపై తీన్మార్ మల్లన్న హర్షం వ్యక్తంచేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి....!



**ఇల్లంతకుంట, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రామాజీపేటలో గురువారం ఓ మహిళ విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. గ్రామానికి చెందిన ఎదుల్ల ఎల్లవ్వ ఉదయం తీగలపై బట్టలు అరేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురైంది. గమనించిన కోడలు కర్రతో తీగను తప్పించినా ఎల్లవ్వ స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు సిరిసిల్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఎల్లవ్వ మృతి చెందిందని వైద్యులు తెలిపినట్లు కుటుంబీకుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు టీఆర్పీ వరం

- పార్టీ కేంద్ర కార్యాలయంలో అప్లికేషన్ ఫారమ్‌లను విడుదల చేసిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన అఖిల్ పాషా

**కరీంనగర్ టౌన్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):** నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా వేదికగా 100 రోజుల ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రకటించారు. ఎస్ఐ, కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తదితర ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా నాణ్యమైన శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తు ఫారమ్‌లను గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం కరీంనగర్ జిల్లా మనకొండూర్ మండలం కొండపల్కల గ్రామ ఉపసర్పంచ్ వాసాల బాను చెందర్ టిఆర్పీ పార్టీ విధానాలకు ఆకర్షణీయమై టిఆర్పీ పార్టీలో చేరుతానని రాగా వారికి కండువా కప్పి పార్టీలోకి తీన్మార్ మల్లన్న ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నిరుద్యోగులపై ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యం అని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో భారీ ఫీజులు చెల్లించి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి ఉచితంగా శిక్షణ అందించి ఉద్యోగ సాధనలో తోడ్పడటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని మల్లన్న పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రతిభ ఉన్న యువత వెనుకబడకూడదనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వేల మందికి అండగా పార్టీ ఎడ్యుకేషన్ యాప్తె లంగాణ రాజ్యాధికార పార్టీ ఇప్పటికే తమ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా విద్యా సేవలు అందిస్తోందని తెలిపారు. ఇప్పుడు ప్రత్యక్ష శిక్షణ ద్వారా మరింత మంది యువత ఉద్యోగాలు సాధించేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు.తదనంతరం రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారమ్‌ను నింపి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశంగా నిలిచి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అఖిల్ పాషా అన్నారు. ఎంతో



మంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఉద్యోగ ఆశావహులైనటువంటి విద్యార్థులు ఆర్థిక స్తోమత సరిగ్గా లేక కోచింగ్ సెంటర్లలో జాయిన్ కాలేక ఇంటి వద్ద ఉండి చదువుకొని ఉద్యోగాలకు కొంత మేర మార్కుల తేడాతో ఉద్యోగాలకు దూరమైతున్నారనే ఆలోచనతో వారు ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిరయించుకున్నారని అఖిల్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి చిగుర్ల మోహన్, సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ మనోజ్ ఆకుల, రాష్ట్ర యువజన విభాగ సహాయక కార్యదర్శి మహబూబ్ అలీ, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు జింక లావణ్య, జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ అంకుష్ శావాలి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్, కొత్తపెల్లి మండల అధ్యక్షులు ఓర్సు రాజు, నాయకులు సుతారి సధానందం, చందు, ధర్మారాపు అనిల్, కోరేపు గంగ, గుండోజు సధానందం, గుండోజు పద్మ, వాసాల భాను చెందర్, లక్ష్మి, కార్తీక్, మోహన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాలి

- మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 20:** రెక్కలు ముక్కలు చేసుకుని శ్రమ చేస్తున్న నిరుపేదలను పెట్టుబడుదారులు దోచుకు తింటున్నారని పెట్టుబాడుదారులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు తప్ప వేరే మార్గం లేదని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ( ప్రజాపంథా) పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య అన్నారు. గురువారం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకులు అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాయల చిరంజీవి సంతాప సభలో బందెల వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎందరో అమరుల త్యాగాలతో లక్షలాది ఎకరాల భూమిని పంచిపెట్టిన తెలంగాణ సాయుధ పోరాట గడ్డపై రాయల సుభాష్ చంద్రబోసు షేక్ చిన్న మలుసూర్, పెద్ద మన్సూర్, రామ నరసయ్య, దొరన్న, మాదాల నారాయణస్వామి, ఎల్లన్న, చంద్రశేఖర్, కాచన పల్లి అమరవీరుల త్యాగాల ఫలితమే గురువారం పేద ప్రజల కొంత విముక్తి కలిగిందని ఆయన అన్నారు. ఈ దేశంలో ఎలాంటి శ్రమ లేకుండా కోట్ల అధిపతి అవుతున్న పెట్టుబడుదారుల వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలేసినప్పుడే శ్రమజీవులకు కష్టజీవులకు విముక్తి కలుగుతుందని అన్నారు. రాయల చిరంజీవి తెలంగాణ ఉద్యమంలో వ్యవసాయ కార్మికుల వేతనాల కోసం ఉపాధి కూలీల హక్కులకై శక్తి వంచన లేకుండా పోరాడిన నాయకుడు మరణం వ్యవసాయ కూలీలకు పేద ప్రజల కు తీరంలోని అన్నారు. రాయిండ్ల




చిరంజీవి సంతాప సభకు అరుణోదయ రాష్ట్ర నాయకుడు ఆరేంపుల వెంకన్న అధ్యక్షతన జరిగింది. చిరంజీవికి రెండు నిమిషాలు మౌనం పాటించి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు ఎడ్లపల్లి నవీన్, బానోతు శంకర్, రాయండ్ల చిరంజీవి కుమారుడు గురుమూర్తి, మాస్ లైన్ మండల నాయకులు కత్తుల మల్లయ్య, కత్తుల నారాయణ, రాయిండ్ల ఆనందరావు, రాయిండ్ల సుధాకర్, వడ్లమూడి వెంకయ్య, వెంకటమ్మ, కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పీజీకి పటిష్ట ఏర్పాట్లు 19 కేంద్రాల్లో 7,357 మంది అభ్యర్థులు..

### అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు



**మేడ్చల్, ఆగష్టు 20(ది క్రైమ్ న్యూస్):** నీట్ పీజీ--2026 పరీక్షను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో పరీక్ష నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఈ నెల 30న కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒకే షిఫ్టులో పరీక్ష జరుగుతుందని చెప్పారు. జిల్లాలో 19 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 7,357 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. కీసర, మల్కాజిగిరి డివిజన్ల ఆర్డీవోలు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. నేషనల్ బోర్డ్ సూచించిన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. మల్కాజిగిరి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లకు లేఖలు పంపి బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ, ఫ్రిస్కింగ్, ఎస్కార్ట్ సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కేంద్రాల్లో వైద్య కిట్లు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని డిఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. అభ్యర్థుల రాకపోకలకు అనుగుణంగా టీఎస్‌ఆర్టీసీ బస్సులు నడపాలని, పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దివ్యాంగ అభ్యర్థులకు వీల్‌చైర్ సౌకర్యం కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అవసరమైన కేంద్రాల్లో అగ్నిమాపక సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఫైర్ ఆఫీసర్‌కు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.

## అనుమానితులు ఎదురైతే సమాచారం ఇవ్వాలి: ఏఎస్ఐ రహీం



**రామగిరి,ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** అనుమానితులు ఎవరైనా ఎదురైతే సమాచారం ఇవ్వాలని కమాన్ పూర్ ఏ ఎస్ ఐ రహీం అన్నారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై కొట్టే ప్రసాద్ ఆదేశాల మేరకు పెద్దపల్లి -- మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ క్రాస్ రోడ్ ప్రజలతో అవగాహన కల్పించారు. ప్రజలు సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని అన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. ఎవరైనా బ్యాంకు వారని ఓటీపీలో అడిగితే చెప్పకూడదని అన్నారు. సైబర్ మోసాలు తీవ్రంగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ అలర్ట్ గా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబులు బాబు, మధునయ్య, సిబ్బంది అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి: మండల కాంగ్రెస్ నాయకులు



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 20:** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక రంగం వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని, దేశ యువతకు కొత్త అవకాశాలను కల్పించడంతో పాటు కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవలో ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధనికుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, సెక్రటరీ పులిబండ్ల చిట్టిబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, సర్పంచ్ బి. అంజన్ బాబు, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్,బిట్రా ఉద్దండయ్య, లక్ష్మారెడ్డి, కరివేద సుధాకర్, శ్రీనిధి అనిల్, పత్తేపరపు సంగయ్య, తన్నీరు రామకృష్ణ, సామినేని రామనాథం,దోర్నాల నాగ మురళి, దోర్నాల రవి,సూర్యదేవర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన పగిడిపల్లి వినోద్



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రక్షణ సేన హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో గురువారం నాడు పార్టీ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్ ఛార్జీలు, ముఖ్య నాయకులతో పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా నాయకులు తో పాటు మధిర నియోజకవర్గం నుండి పార్టీ ఇంచార్జ్ గా పగిడిపల్లి వినోద్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కవిత అక్క మాట్లాడుతూ సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం తీసుకోవాల్సిన సంకల్పంపై పార్టీ శ్రేణులకు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రధాన ఎజెండా పాంచజన్యం ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని.. సామాజిక న్యాయ తెలంగాణ సంకల్పం కోసం చేపట్టాల్సిన చర్యలను వివరించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.అనంతరం పార్టీ నేతలతో కలిసి సహా పంక్తి భోజనం లో పాల్గొన్న కవిత అక్క రానున్న రోజుల్లో ప్రజా సమస్య లపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని రాష్ట్ర ప్రజల కు నిత్యం అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలియజేసారు.

## రైస్ మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయాలి

### తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్




**కరీంనగర్ టౌన్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లింగ్ పరిశ్రమకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం తక్షణమే వసూలు చేయాలని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి బకాయిపడిన సుమారు రూ.1,500 కోట్లను వెంటనే రైస్ మిల్లర్ల నుంచి వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఆయన కోరారు. ప్రజల సొమ్ముకు సంబంధించిన బకాయిలను చెల్లించకుండా కాలయాపన చేస్తున్న రైస్ మిల్లర్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం, ధాన్యం బకాయిలను అక్రమంగా దాచిపెట్టడం లేదా ప్రభుత్వానికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించడం జరిగితే, బాధ్యులైన యాజమాన్యాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి బకాయిలు చెల్లించని రైస్ మిల్లర్లపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే చట్టపరమైన కటినంగా శిక్షలు విధించాలని కోరారు. ప్రజాధనానికి నష్టం కలిగించే చర్యలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదన్నారు. బకాయిల వసూలులో జాప్యం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లర్ల వద్ద ఉన్న ప్రభుత్వ బకాయిలను గుర్తించి తక్షణమే వసూలు చేయాలని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి ట్రాన్స్ కో ఎక్స్ గ్రేషియాను అందించిన ఎమ్మెల్యే



**తిమ్మాపూర్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని ఓ ప్రైవేట్ వసతిగృహం వద్ద గతేడాది విద్యుదాఘాతంతో జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలానికి చెందిన హన్మండ్ల వికాస్ రెడ్డి అనే విద్యార్థి మరణించాడు. విద్యార్థి మృతిపై ట్రాన్స్ కో 5లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం క్యాంపు కార్యాలయంలో మృతుని తల్లిదండ్రులు హన్మండ్ల ప్రభాకర్ రెడ్డి, స్వప్నలకు చెక్కును అందజేశారు.వికాస్ రెడ్డి కుటుంబ బాధను తీర్చలేకపోయినా, విద్యుత్ శాఖ సాయం వారికి కొంత అండగా ఉంటుందని భరోసానిస్తూ, వసతిగృహాల పరిసరాల్లో విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ట్రాన్స్ కో అల్గునూరు ఏడీ పి.లక్ష్మిపతి రాజు, ఏఈ వెంకటరెడ్డి, సహకార సంఘ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి తదితరులు చెక్కుల అందజేతలో పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూరుకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. నిర్ణీత గడువులోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశాలు జరపుకోవాలని లబ్ధిదారులకు ఎమ్మెల్యే సూచించారు. సహకార సంఘ చైర్మన్ రొంటాల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కనకం అశోక్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాలగోని మల్లయ్య, నాయకులు కుమార్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు ఎదుర్కొంటున్న డిపిఓకు అవార్డు ఇవ్వడం సిగ్గుచేటు: గూడ కనకయ్య



**తిమ్మాపూర్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గూడ కనకయ్య గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.కనకయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ మాస పత్రికా ప్రతులను పంపిణీ చేయకుండా జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి లక్ష్మీనారాయణ ఆరు నెలలుగా మూలన పడేశారని ఆరోపించారు. తిమ్మాపూర్, గన్నేరువరం,గంగాధర మండలాల ఎంపీడీవోలను సంప్రదించగా తమ కార్యాలయాలకు ఎటువంటి మాస పత్రిక రాలేదని వారు తెలపడంతో పత్రికా ప్రతుల విషయంపై జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతి పత్రాలు అందజేసి, రిజిస్టర్ పోస్టులో ముఖ్యమంత్రికి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ ఫిర్యాదుతోనే ఆగస్టు మూడో తేదీన మండల కార్యాలయాలకు మాస పత్రికలను పంపిణీ చేశారని కనకయ్య తెలిపారు. పథకాలు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న డీపీఓకు మంత్రి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శిస్తూ ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి లక్ష్మీనారాయణపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గూడ కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మండల కేంద్రంలో విషాదం..గుండెపోటుతో హోటల్ వ్యాపారి మృతి..

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలో హోటల్ టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న గోనె శ్రీనివాస్, తండ్రి రామచంద్రం, (పద్మశాలి) గురువారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 9:36 నిమిషాలు ప్రాంతంలో శ్రీనివాస్‌కు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో ఆయన 9:40 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. ఎంతో కష్టపడి జీవనం సాగిస్తూ, అందరితో ఆప్యాయంగా ఉండే శ్రీనివాస్ అకస్మాత్తుగా మృతి చెందారనే వార్త తెలియగానే స్థానిక పద్మశాలి సంఘం సభ్యులు, బంధుమిత్రులు తీవ్ర దిగ్భ్రాంతికిగురయ్యారు.మృతునికి భార్య,కూతురు, కుమారుడు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కయిన శ్రీనివాస్ మృతి చెందడంతో భార్య పిల్లలు రోదిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ఈ అకస్మాత్తు పరిణామంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. శ్రీనివాస్ మృతి పట్ల పలువురు స్థానిక ప్రముఖులు, వ్యాపారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# డబుల్ బెడ్రూం ఇళ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- కేసీఆర్ కట్టించిన ఇళ్లను పేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది
- వారంలో ఇస్తామన్నారు.. పది రోజులైనా జాబితా లేదు! డబుల్ బెడ్రూం ఇళ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం"





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో నిర్మించిన 394 డబుల్ బెడ్రూం ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు కేటాయించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమలాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సుమారు రూ.20 కోట్ల వ్యయంతో ఈ డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారని, ఒక్కో ఫ్లాట్‌కు సుమారు రూ.5.04 లక్షల చొప్పున ఖర్చు చేశారని తెలిపారు. అదనంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక వసతుల కల్పన కోసం ఒక్కో ఇంటికి రూ.1.25 లక్షల చొప్పున మొత్తం సుమారు రూ.4.92 కోట్లను కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు. ఇటీవల కమలాపూర్‌కు వచ్చిన హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లు డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని ప్రారంభిస్తూ వారం రోజుల్లో లబ్ధిదారుల పేర్లు ప్రకటించి ప్రొసీడింగ్స్ అందజేస్తామని చెప్పారని, కానీ పది రోజులు గడిచినా ఇప్పటి వరకు లబ్ధిదారుల జాబితా విడుదల చేయకపోవడం, ప్రొసీడింగ్స్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. లబ్ధిదారుల పేర్లు ప్రకటించినా వారు నివసించే పరిస్థితి ప్రస్తుతం లేదని, గృహ సముదాయాల్లో రోడ్లు పూర్తికాలేదని, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదని, తాగునీటి సౌకర్యం లేదని, డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, అనేక ఇళ్లలో అద్దాలు పగిలిపోయాయని, బాత్రూమ్‌లు, తలుపులు కూడా సరిగా లేవని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలను ఇళ్లలోకి పంపడం సరైన విధానం కాదన్నారు. కమలాపూర్‌తో పాటు గూడూరు, మరిపల్లిగూడెం ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రులు ఆయన పేరును ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. ఇళ్లను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వమేనని, ఆ విషయాన్ని ప్రజలకు చెప్పకుండా రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయని, లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నారనే ఆడియోలు కూడా బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లు నిజమైన పేదల కోసమే నిర్మించారని, ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు మాత్రమే కేటాయించాలని, అనర్హులకు ఇళ్లు కేటాయించినట్లు తేలితే ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ల పెంపు, మహిళలకు ప్రకటించిన హామీలు, ఇతర సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ప్రశ్నించేందుకు తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తన బాధ్యత అని అన్నారు. కమలాపూర్‌లోని 394, గూడూరులోని 50, మరిపల్లిగూడెంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల జాబితాలను వెంటనే ప్రకటించి, ప్రొసీడింగ్స్ అందజేసి, మౌలిక వసతులు పూర్తి చేసి ఇళ్లను అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని, ప్రభుత్వం ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ రాజ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ , మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు , కమలాపూర్ మండల సీనియర్ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ సంపత్‌రావు , తక్కలపల్లి సత్యనారాయణరావు , ఇంద్రసేనారెడ్డి , మాజీ జెడ్పీటీసీలు నవీన్ , లక్ష్మణ్ , సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజేష్ , మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికలపై నేరాలకు చెక్.. 'సంస్కార్' కౌన్సెలింగ్






**మేడ్చల్, ఆగష్టు 20(ది క్రైమ్ న్యూస్ ):** మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడుతున్న వారిలో ప్రవర్తనా మార్పు తీసుకురావడంతో పాటు చట్టాలపై అవగాహన కల్పించేందుకు మల్కాజిగిరి కమిషనరేట్ మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో 'సంస్కార్ మెగా కౌన్సెలింగ్ కార్యక్రమం' నిర్వహించారు. కుషాయిగూడ అనుపురం కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ పట్టుకున్న నిందితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళలు, బాలికలను వేధించడం, స్టాకింగ్, ఈవ్‌టీజింగ్, సైబర్ వేధింపులు, పబ్లిక్ న్యూసెన్స్ తదితర కేసుల్లో పట్టుబడిన వారికి నేరాల వల్ల కలిగే పరిణామాలు, చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించారు. జూన్ 1 నుంచి జూలై 31 వరకు షీ టీమ్స్ నిర్వహించిన చర్యల్లో మొత్తం 228 మంది పట్టుబడ్డారు. మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్‌బీనగర్ జోన్ల పరిధిలో 30 ఎఫ్ఐఆర్‌లు, 71 పెట్టీ కేసులు నమోదు చేశారు. పట్టుబడిన వారిలో 20 మంది మైనర్లు ఉండగా, 50 ఏళ్లకు పైబడిన వారు నలుగురు ఉన్నారు. 24 ఏళ్లలోపు యువకులు ఏకంగా 152 మంది ఉండటం ఆందోళనకరమని పోలీసులు తెలిపారు. ఆరుగురు రిపీటెడ్ ఆఫెండర్లుగా గుర్తించగా, ఒక వ్యక్తి ఆరు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు వెల్లడించారు. మైనర్ల విషయంలో కేవలం శిక్షించడమే కాకుండా వారు చేసిన తప్పును తెలుసుకుని భవిష్యత్తులో నేరాలకు దూరంగా ఉండేలా కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకురావడంపై దృష్టి సారించినట్లు పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులకు కూడా పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో చట్టాలపై అవగాహన పెంచాలని సూచించారు. మహిళలను వేధించడం, వారి స్వేచ్ఛను నియంత్రించడం ఎవరికీ హక్కు కాదని సీపీ బి.సుమతి స్పష్టం చేశారు. యూనిఫాంలో షీ టీమ్స్ కనిపించకపోయినా వారి వెనుక పోలీసు వ్యవస్థ మొత్తం పనిచేస్తుందని సీపీ హెచ్చరించారు. ఫోన్ మార్చినా, పలు ఫోన్లు ఉపయోగించినా చేసిన నేరాల నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదని తెలిపారు. తప్పిదాలను సమర్థించుకోకుండా వాటి పర్యవసానాలను అర్థం చేసుకుని ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. మళ్లీ నేరాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల భద్రత, సైబర్ సేఫ్టీ, పోక్సో చట్టం, ఇతర చట్టపరమైన అంశాలపై కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 29,740 మందికి పైగా అవగాహన కల్పించినట్లు పోలీసులు తెలిపారు. షీ టీమ్స్ 1,500కు పైగా డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయి. ప్రతి సోమవారం బస్ డీకాయ్ ఆపరేషన్లు 126, మెట్రో డీకాయ్ ఆపరేషన్లు 120 నిర్వహించినట్లు వెల్లడించారు. మహిళలు, బాలికల భద్రతకు నిరంతరం చర్యలు కొనసాగుతాయని తెలిపారు. మహిళల గౌరవం, భద్రతకు భరోసా కల్పించడమే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యమని సీపీ పేర్కొన్నారు. సమాజంలో మహిళలపై నేరాలు పూర్తిగా తగ్గి, ఒకరోజు షీ టీమ్స్ అవసరం లేకుండా పరిస్థితులు ఏర్పడాలని ఆకాంక్షించారు. మహిళలను గౌరవించే విధంగా యువతలో మార్పు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల్ డీసీపీ కె.సురేష్ కుమార్ ఐపీఎస్, మహిళా భద్రత డీసీపీ టి.ఉషారాణి, ఏసీపీ పి.వెంకటేశ్వర్లు, మనోజాగృతి సైకాలజిస్టులు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, నిందితులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యాల కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటాం: ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్‌లో ప్రజల గొంతుకగా నిలుస్తూ, కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్రంగా ప్రశ్నించారు. ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించేందుకు ఎంపీలు ప్రయత్నిస్తున్నప్పటికీ, లోక్‌సభ నిర్వహణ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా సాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్పీకర్ బీజేపీ స్పీకర్‌గా కాదు.. లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించాలి" అని వంశీకృష్ణ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై చర్చ జరగకుండా సభ స్తంభించిపోవడం వల్ల కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అవుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల కోసం గళమెత్తిన వంశీకృష్ణ తమ భవిష్యత్తు, హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవడాన్ని ఎంపీ వంశీకృష్ణ తీవ్రంగా ఖండించారు. కష్టపడి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలనుకుంటున్న విద్యార్థుల గొంతును అణచివేయడం పరిష్కారం కాదని అన్నారు.విద్యార్థుల గొంతును అణచివేయాలని ప్రభుత్వం చూస్తోంది. కానీ మేము దాన్ని అనుమతించం. విద్యార్థుల హక్కుల కోసం పోరాడతాం" అని వంశీకృష్ణ స్పష్టం చేశారు.బీజేపీ అంటే భారతదేశం కాదు రాజకీయ భిన్నాభిప్రాయాలను దేశద్రోహంతో ముడిపెట్టే ధోరణిపై వంశీకృష్ణ ఘాటుగా స్పందించారు. "బీజేపీతో లేకపోతే దేశద్రోహి అన్నట్లుగా వాతావరణాన్ని మార్చేశారు. బీజేపీ అంటే భారతదేశం కాదు. నేను భారతీయుడిని, దేశభక్తుడిని. బీజేపీ సిద్ధాంతాలను సమర్థించనంత మాత్రాన నేను దేశద్రోహిని కాను" అని ఆయన తేల్చిచెప్పారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతి భారతీయుడి హక్కు అని, ఒక రాజకీయ పార్టీని వ్యతిరేకించడం దేశాన్ని వ్యతిరేకించడం కాదని వంశీకృష్ణ స్పష్టం చేశారు. రామమందిర నిధులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎంపీ రామమందిర అంశాన్ని ఎన్నికల రాజకీయాల కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించిన వంశీకృష్ణ, ఆలయానికి సంబంధించిన నిధులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. "ఆలయానికి వెళ్లాల్సిన నిధులు ఏమయ్యాయి? వాటిపై అవకతవకల ఆరోపణలు వస్తే బాధ్యత ఎవరిది?" అని ఆయన ప్రశ్నించారు.ప్రజల హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు, పారదర్శక పాలన కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలి తన పోరాటం కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

# ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత షూల పంపిణీ

**రెండుసార్లు జిల్లా ఛాంపియన్ స్కూల్‌గా నిలిచిన పాఠశాల: హెచ్ఎం ఈర్ల సమ్మయ్య**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్పొరేట్ స్థాయి విద్య: సర్పంచి, ఎంఈఓ ఉద్ఘాటన**



**సుల్తానాబాద్, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):** మండల పరిధిలోని ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచిత షూలను పంపిణీ చేశారు. గంగారం గ్రామ సర్పంచి రేకుల జ్యోతి రఘు, ఉప సర్పంచి మేడి అశోక్, మండల విద్యాధికారి (ఎంఈఓ) సిరిమల్ల మహేష్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశం, పాఠశాల చైర్మన్ పెండ్లి స్వరూప, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యల చేతుల మీదుగా పిల్లలకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి జ్యోతి, ఎంఈఓ మహేష్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు మెరుగైన, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు, తల్లిదండ్రులు ఈ విద్యా సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని వారు కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ.. ఊషన్నపల్లి పాఠశాలలో కార్పొరేట్ స్థాయిని మించిన విద్యా ప్రమాణాలతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని గర్వంగా ప్రకటించారు. ఇందుకు నిదర్శనంగా తమ పాఠశాల రెండుసార్లు 'జిల్లా ఛాంపియన్ స్కూల్ అవార్డు'ను కైవసం చేసుకుందని గుర్తుచేశారు. నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘన సన్మానం జరిగిందన్నారు. అలాగే గురుకుల, ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్షలు రాసిన తమ పాఠశాల విద్యార్థులందరూ అత్యధిక మార్కులతో విజయం సాధించారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్, మాజీ ఉపసర్పంచి గుడ్ల సంపత్, వార్డు సభ్యులు చిక్కుల వంశీ, పాఠశాల ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, బండారి సరిత, ముసుకు మధుకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుపైకి వాలిన చెట్లు.. వాహన దారులకు పొంచి ఉన్నా ప్రమాదం...



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గ్రామ పరిధిలోని మల్యాల నుండి తాటిపల్లి ప్రధాన రహదారి వెంట చెట్లు, పొదలు విపరీతంగా పెరిగి రోడ్డుపైకి వాలిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు రోడ్డులోకి చొచ్చుకురావడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బందిగా మారింది. ప్రధానంగా మొండికుంట ఒర్రె బ్రిడ్జ్ దగ్గర సర్కారు తుమ్మ లాంటి ముండ్లతో కూడిన చెట్లతో ప్రమాదం పొంచి ఉంది ఇక్కడ ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపియాక గతంలో పలు ఆక్సిడెంట్ ప్రమాదాలు కూడా జరిగినాయి.ప్రస్తుతం రాకపోకలకు ఇబ్బందిగా ఉండటంతో పాటు, బలమైన గాలులు, వర్షాలు వచ్చిన సమయంలో చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు...సంబంధిత అధికారులు స్పందించి రహదారి వెంట పెరిగిన చెట్లు, కొమ్మలు, పొదలను తొలగించి రోడ్డు మార్గాన్ని సురక్షితంగా మార్చాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు...

# రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో గురువారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నాయకులు నిర్వహించారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. యువతకు ప్రాధాన్యతనిచ్చి కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాలను అభివృద్ధి చేసి, దేశాన్ని ఆధునిక, సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దేందుకు రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని ఎమ్మెల్యే కొనియాడారు. యువతీయువకులకు ఓటు హక్కు కల్పించిన రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా అర్హులైన యువతను సర్ కార్యక్రమం ద్వారా ఓటరుగా పేర్లు నమోదు చేయించాలని సూచిస్తూ రాజీవ్ గాంధీ జయంతి రోజున ఈ నమోదు కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,మానకొండూర్ సహకార సంఘ చైర్మన్ నాగిశెట్టి రాజయ్య,ఊటూర్ వైస్ చైర్మన్ రేవెల్లి రాజలింగం,నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, మాతంగి సహదేవ్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 20:** ప్రజారోగ్యం, విద్యారంగాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.83 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పట్టణ పేదలకు నాణ్యమైన ఉచిత ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ నగర్‌లో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. హెల్త్ సెంటర్ కావాల్సిన వైద్యాధికారులు, సిబ్బంది నియామకానికి చర్యలు చేపడతామన్నారు. అలాగే శివసాయి నగర్‌లో రూ. 40 లక్షల నిధులతో నిర్మించనున్న మల్టీపర్పస్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల సామాజిక కార్యకలాపాలకు, శుభకార్యాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షకీర్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించిన పంతకాని సమ్మయ్య, గంట దేవదాస్



**కాటారం ఆగస్టు-20:(ది క్రైమ్ న్యూస్):** కాటారం గ్రామపంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్ మాతృమూర్తి వృద్ధాప్య సమస్యలతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట దేవదాస్, ఆత్మకూరి కుమార్ యాదవ్, దుర్గం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## ● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి







**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 20:** రాష్ట్రంలోని రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భూభారతి చట్టం లక్ష్యమని, రైతుల భూ హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి, నిజాయితీతో పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కడాస్ట్రల్, నాన్-కడాస్ట్రల్ గ్రామాల భూ రీ సర్వేపై నిర్వహించిన రైతుల ముఖాముఖి, ప్రత్యేక అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని భేతుపల్లి, రామానగరం, తాళ్లమడ, గంగారం, నారాయణపురం, రామగోవిందపురం, పాకాలగూడెం గ్రామాల పంచాయతీ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భూ రీ సర్వే ప్రక్రియ, భూ హక్కుల నమోదుపై తమకు ఉన్న సందేహాలు, సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భేతుపల్లి రెవెన్యూ గ్రామంలో గత 25 రోజులుగా సుమారు 6 వేల ఎకరాల భూ రీ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భేతుపల్లి రెవెన్యూ గ్రామంలో మొత్తం 12,047 ఎకరాల భూమి ఉందని, మొత్తం భూమికి రీ సర్వే నిర్వహిస్తున్నా మని చెప్పారు. మిగిలిన మరో 6 వేల ఎకరాల భూమికి కూడా రీ సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. రీ సర్వే సందర్భంగా రైతులకు ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు లేదా లోపాలు కనిపిస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. రీ సర్వేలో ఏదైనా తప్పు జరిగితే రైతులు ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తే సరిదిద్దేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ భూములకు వెళ్లే దారులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పొలాలకు వెళ్లే దారులకు పట్టాలు ఇవ్వొద్దని, దారులను రైతుల భూముల్లో భాగంగా నమోదు చేయొద్దని స్పష్టం చేశారు. రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేలా అవసరమైన అప్రోచ్ రోడ్లు, దారులను పరిరక్షించాలని సూచించారు. చెరువులను తప్పనిసరిగా పరిరక్షించాలని మంత్రి అన్నారు. చెరువులకు అవసరమైన హద్దులు, రక్షణ చర్యలు, కాంపౌండ్ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దులను కూడా స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. చెరువులను పరిరక్షిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. భేతుపల్లి రెవెన్యూ గ్రామంలో మొత్తం 12,047 ఎకరాల భూమి ఉండగా, సుమారు 2,026 ఎకరాలు అసైన్డ్ భూములుగా ఉన్నాయని ఇందులో సుమారు 980 ఎకరాలను పేదలకు అందించినట్లు చెప్పారు. ఇంకా సుమారు వెయ్యి ఎకరాల అసైన్డ్ భూముల్లో కొంతమంది రైతులు సాగు చేస్తున్నప్పటికీ వారికి పట్టాలు లేవని వివరించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టాలు ఎక్కడా కోల్పోవని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులకు భూమిపై హక్కులు కల్పించే ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా అన్ని అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిజంగా భూమిపై ఉన్న రైతులకు హక్కులు దక్కలేదని మంత్రి అన్నారు. భూములు లేని కొంతమందికి కూడా రైతుబంధు ప్రయోజనాలు అందిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. నాగార్జునసాగర్ పైలట్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన సర్వేలో సుమారు 3,400 వరకు నకిలీగా గుర్తించిన పట్టాదారు పాస్ బుక్‌లు బయటపడ్డాయని చెప్పారు. భూమి రైతులకు అత్యంత భావోద్వేగంతో కూడుకున్న అంశమని, ఇది రాజకీయ అంశం కాదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. నిజమైన రైతులకు భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. బేతుపల్లి గ్రామం తనకు కొత్త కాదని మంత్రి అన్నారు. గ్రామంలోని భూ సమస్యలనుపరిష్కరించేందుకుప్రత్యేకదృష్టిసారిస్తున్నామని తెలిపారు. స్థానికఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు కూడా గ్రామంలోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూ రీ సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి రైతు భూమికి ఖచ్చితమైన కోఆర్డినేట్లు, మ్యాప్ రూపొందించి, భూ హక్కులను నమోదు చేస్తామని చెప్పారు. రైతులు తుది టైటిల్స్ కోసం ఎదురుచూస్తున్నారని, రీ సర్వే పూర్తయిన తర్వాత ప్రక్రియను నిబంధనల మేరకు పూర్తి చేసి తుది హక్కులు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూ రీ సర్వే మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రీ సర్వే పూర్తయిన తర్వాత 30 రోజుల పాటు రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తామని మంత్రి తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించిన తర్వాతే తుది హక్కులను నమోదు చేస్తామని చెప్పారు. మనుషులకు ఆధార్ కార్డులు ఉన్నట్లుగా రైతుల భూములకు కూడా భూధార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రీ సర్వేలో ప్రతిరోజూ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం భేతుపల్లిలో కూడా ఇదే విధానంలో రీ సర్వే జరుగుతోందని తెలిపారు. రీ సర్వే సమయంలో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, రైతులు వాటిని అధికారుల దృష్టికి తీసుకువస్తే సరిచేసి తుది ప్రక్రియలో చేర్చుతామని అన్నారు. భూభారతి చట్టాన్ని తమ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం తీసుకువచ్చిందని, చిత్తశుద్ధి, నిజాయితీతో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు, రైతులకు తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిజాయితీ ఏమిటో తెలుసని అన్నారు. గత ప్రభుత్వం ధరణికి సంబంధించి నిబంధనలు కూడా పూర్తిస్థాయిలో రూపొందించలేదని మంత్రి విమర్శించారు. భూభారతి చట్టానికి మాత్రం కేవలం మూడు నెలల్లోనే నిబంధనలు రూపొందించినట్లు తెలిపారు. భూభారతిచట్టం రైతులకు ఉపయోగపడేలా పనిచేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా తాను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నానని చెప్పారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు త్వరలోనే వారికి మరోసారి బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. రైతులే తమకు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో భూ సమస్యలు లేకుండా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొట్టి సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేసినా తాము పట్టించుకో బోమని మంత్రి అన్నారు. భూభారతి చట్టం రైతులకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో అమలును పరిశీలిస్తానని చెప్పారు. భూభారతి చట్టం రాబోయే ఎన్నికల్లో తమ ప్రభుత్వానికి ప్రజల తీర్పుకు రెఫరెండంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. కొంతమంది భూ ఆక్రమణదారులు అమాయక ప్రజలను అడ్డుపెట్టుకుని 22ఏ భూములను క్రమబద్ధీకరించు కునేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి ఇలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ బోమని స్పష్టం చేశారు. ఇప్పటికే వారిపై చర్యలు ప్రారంభించామని తెలిపారు. సామాన్య ప్రజలను ముందు పెట్టి అక్రమంగా దోచుకున్న భూములను రెగ్యులరైజ్ చేసుకునేందుకు చేసే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫలించబోవని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో పనిచేసి రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి భూ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్థానిక నాయకులు దయానంద్ మాట్లాడుతూ ధరణి కారణంగా అనేక మంది రైతులు భూ సమస్యలను ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సత్తుపల్లి ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని చెప్పారు. ప్రతి రోజూ సుమారు 200 నుంచి 300 ఎకరాల వరకు భూ రీ సర్వే జరుగుతోందని, ఇప్పటి వరకు సుమారు 6 వేల ఎకరాల సర్వే పూర్తయిందని తెలిపారు. భవిష్యత్తులో మరో 6 వేల ఎకరాల భూమికి సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ధరణి సమయంలో భూములు లేని కొంత మంది కూడా నకిలీ పట్టాదారు పాస్‌బుక్‌లు పొందినట్లు గుర్తించామని, అర్హత లేని పాస్‌బుక్‌లను రద్దు చేసి వాటి ఆధారంగా పొందిన రైతుబంధు మొత్తాలను రికవరీ చేయాలని దయానంద్ కోరారు. భూ రీ సర్వేలో రైతులు రెవెన్యూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. రైతులు మాట్లాడుతూ భూ రీ సర్వే పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. పొరుగు రైతుల సమ్మతితోనే భూముల హద్దులను నిర్ణయిస్తున్నారని చెప్పారు. భూములు ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉండటంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని, అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్‌బుక్‌లు జారీ చేసి సమస్యను పరిష్కరించాలని రైతులు మంత్రిని కోరారు. యెనుకట్లలోని 33 ఎకరాల చెరువును కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. చెరువును పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, చెరువును రక్షిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. పొలాలకు వెళ్లే దారుల కోసం కొంతమంది సర్వే చేస్తున్నారని, ఆ దారులను పట్టాదారు పాస్‌బుక్‌లో భూమిగా నమోదు చేయకుండా చూడాలని కోరారు. కిష్టాపురం గ్రామంలోని సర్వే నంబర్ 263లో 721 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా, 811 ఎకరాలు పంపిణీ చేసినట్లు నమోదైందని రైతులు తెలిపారు. 90 ఎకరాల అదనపు కేటాయింపుపై విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఇ శ్రీనివాస చారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి ఆర్థిక సహాయం అందించిన

### మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగాశెట్టి కోటేశ్వరరావు





**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)ఆగస్టు 20** మధిర మండలం దేశనేనిపాలెం వంగవీటి మోహన్ రంగా విగ్ర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు దేశినేనిపాలెం గ్రామంలో విస్తృతంగా రంగా గారి విగ్ర ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ ప్రచారంలో భాగంగా రంగా విగ్రహం దాతగా రంగశెట్టి కోటేశ్వరరావు మాజీ మార్కెట్ చైర్మన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముందుకు వచ్చి రంగా విగ్రహానికి తన వంతు భాగంగ విగ్రహానికి ఆర్థిక సహాయం చేసినారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు దేవిశెట్టి కృష్ణ, మున్నూరు కాపు నాయకులు రంగశెట్టి దశరథ రామయ్య ,మందడపు తిరుపతిరావు, జున్ను సుదర్శన్, రంగశెట్టి చిరంజీవి ,వీరశెట్టి సీతారాములు, రంగిశెట్టి మల్లికార్జునరావు, శాఖమూరికొండ, సిధా కృష్ణ ,ఇల్లూరి నవీన్, పగడాల శివ ,ఆవుల కిరణ్, ఆవుల మురళి , దేశినేని పాలెం మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.


# విద్యుత్ షాక్‌తో యువకునికి తీవ్ర గాయాలు...



**భూపాలపల్లి/కాటారం, ఆగస్టు - 20:(ది క్రైమ్ న్యూస్):** కాటారం మండలంలోని సుబ్బయ్యపల్లి సమీపంలోని రైస్ మిల్ వద్ద ఇంటర్నెట్ పనుల నిమిత్తం మాదారం గ్రామానికి చెందిన సింగినేని స్వామి అనే యువకుడు వైర్లు సర్దుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న11ఎజ విద్యుత్ వైర్లు తగిలి షాక్ కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రున్నీ చికిత్స నిమిత్తం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి తీవ్రతరంగా ఉండడంతో 108 ద్వారా భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించిన కానీ పరిస్థితి తీవ్రతరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాద సంఘటనలతో స్వామికి నడుం భాగం నుండి రెండు కాళ్లకు రక్త ప్రసరణ సక్రమంగా లేదని వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు విలపిస్తున్నారు. బాధిత నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందేలా చూడాలని కోరుతున్నారు.

# జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ రాహుల్ శర్మ

### గ్రంథాలయంలో కంప్యూటర్స్, ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు





**భూపాలపల్లి, ఆగస్టు -20:(ది క్రైమ్ న్యూస్):** పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదువుతూ, నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, పాఠకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాట్లు, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. మీరు ఏయే ఉద్యోగాల సాధనకు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు, సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు అవసరమైన కాంపిటీటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచడంతో పాటు కంప్యూటర్స్ సదుపాయం, ఆర్ఓ వాటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రంథాలయాలను మరింత బలోపేతం చేసేందుకు, అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు క్రమశిక్షణతో చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిరంతర సాధనతో పోటీ పరీక్షల్లో మంచిఫలితాలుసాధించవచ్చని సూచించారు. అనంతరం గ్రంథాలయ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొక్క నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అభ్యర్థులు సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, గ్రంథాలయ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు...

### ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన రక్తదాన శిబిరం నిర్వహించారు. గురువారం స్థానిక నందన గార్డెన్ లో ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, రెడ్ క్రాస్ సొసైటీ వారికి 85 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలాలు, పట్టణాలలో జెండా ఆవిష్కరణ చేసి సంబరాలు చేసుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేసిన ఫోటోగ్రాఫర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం ఫోటోగ్రఫీ వృత్తిలో ఉంటూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఫోటోగ్రాఫర్లను, సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, అరుణ్, రాజు, మంచిర్యాల జిల్లా నాయకులు సురేష్, సాగర్, సుధాకర్, పెద్దపల్లి జిల్లాలోని పట్టణ, మండల అసోసియేషన్ ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి లతో పాటు అధిక సంఖ్యలో ఫోటో, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు కాంగ్రెస్ శ్రేణులు అంకితమై పనిచేయాలి

### రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ



**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశ అభివృద్ధికి, ఆధునిక సాంకేతిక రంగం అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు కాంగ్రెస్ శ్రేణులు అంకితమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రంగు సత్యనారాయణ గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, బొంగోని సదయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార మాజీ ఎంపీటీసీ లు శేవ్వా శంకరయ్య,పిల్లి చంద్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెన్ రెడ్డి కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, మహమ్మద్ యూసుఫ్ (లల్లు)ఉప సర్పంచ్ రాజమహేందర్, నగునూరి నర్సయ్య గౌడ్, చిగురు రవీందర్, ఇనగంటి శ్రావణ్ కుమార్ చాట్ల గట్టయ్య,మేడగొని విజయ్, చాట్ల రాయమల్లు, కాడిపల్లి సుమన్, కోలేటి సురేష్, కొంతం శ్రీనివాస్, పచ్చునూరి రాజకుమార్, బోనాల పవన్, వెంగళి రాజయ్య,గర్రెపల్లి వెంకన్న, దాసరి రామస్వామి, మల్యాల చిన్న తిరుపతి, బత్తిని శ్రీనివాస్, బొంగుని వీరయ్య, బంగారి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం


### ఉపాధ్యాయులపై దాడుల అరికట్టాలి: కరస్పాండెంట్ సూర్యనారాయణ



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)ఆగస్టు 20 :** నల్గొండలోని ఒక ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రూపారెడ్డి ని విద్యార్థులే అత్యంత దారుణంగా త్య చేయడం తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిన విషాదకర ఘటన గా పలువురు పేర్కొనడం జరిగింది. ఈ దుర్ఘటన నేపథ్యంలో మధిర నియోజకవర్గ ఎర్రుపాలెం మండలం మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్‌లో గురువారం నాడు ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించి, రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్లకార్డులు ధరించి,ఉపాధ్యాయులను రక్షించాలి,ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి, ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ భట్ల పెనుమర్తి సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నేటి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, మానవీయతను నేర్పించే ఉపాధ్యాయుల భద్రతకు సమాజం, తల్లిదండ్రులు, ప్రభుత్వం కలిసి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు సరైన మార్గనిర్దేశం చేసే వ్యవస్థ బలహీనపడుతుందని, ఇది సమాజాన్ని అంధకారంలోకి నెట్టే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

# గ్యాస్ కనెక్షన్ల కోసం గాబరా...

### రోజురోజుకు రెట్టింపు అవుతున్న దరఖాస్తులు.. కొత్త కనెక్షన్ కావాలంటే కొంతకాలం ఆగాల్సిందేనట డీలర్ల సమాధానాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో గృహ వినియోగ వంట గ్యాస్ కొత్త కనెక్షన్ల కోసం ప్రజలు గాబరా పడుతూ పడిగాపులు కాస్తున్నారు. కొత్తగా పెళ్లయిన వారు, ఉమ్మడి కుటుంబాల నుండి వేరుపడిన వారు, ఉపాధి నిమిత్తం వచ్చినవారు కొత్త గ్యాస్ కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసి నెలల తరబడి వేచి చూస్తున్నా ఫలితం మాత్రం శూన్యమేనని వాపోతున్నారు. కొత్త గ్యాస్ కనెక్షన్ల మంజూరు ప్రభుత్వం నిలిపివేసిందని కొత్త గ్యాస్ కనెక్షన్ కావాలంటే కొంతకాలం ఆగాల్సిందేనని గ్యాస్ డీలర్ల సమాధానంతో ప్రజలు అయోమయానికి గురి అవుతున్నారు. ఎంకి పెళ్లి సుబ్బిచావుకు వచ్చిందన్నట్లు అమెరికా - ఇరాన్ యుద్ధాల మూలంగా చమురు సంస్థలు గ్యాస్ సరఫరా పై ఒత్తిడితో పాత వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తూ కొత్త కనెక్షన్లు నిలిపివేయడంతో వంట గ్యాస్ లేక ప్రజలు ఎలక్ట్రికల్ కట్టెల పొయ్యిలతో కాలం వెళ్లదీస్తూ నూతన కనెక్షన్ల కోసం నిరీక్షిస్తున్నారు. విచిత్రం ఏమిటంటే హోటల్లు, రెస్టారెంట్లు, హాస్టల్ పెద్దపెద్ద సంస్థలకు కమర్షియల్ గ్యాస్ సరఫరా మాత్రం ఎలాంటి కొరత లేకుండా యధావిధి గానే సరఫరా చేస్తున్నాయి. వంట గ్యాస్ కొత్త కనెక్షన్ కోసం కళ్ళల్లో వత్తులు వేసుకొని కొండకు ఎదురు చూసినట్లు చూస్తున్న కొత్త కనెక్షన్లు ఎప్పుడు ఇస్తారో చమురు సంస్థలు ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా గృహ వినియోగ వంట గ్యాస్ కొత్త కనెక్షన్ల పై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కార్మిక హక్కుల రక్షణకై సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ పిలుపు
- సుల్తానాబాద్‌లో ఘనంగా ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు
- ఐబీ గెస్ట్ హౌస్ నుండి యశోద నరహరి ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన
- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నేతల ధ్వజం

**సుల్తానాబాద్, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):** కార్మిక హక్కులు, చట్టాల రక్షణ కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో ఏఐటీయూసీ నాలుగవ మహాసభలు బుధవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఐబీ గెస్ట్ హౌస్ నుండి యశోద నరహరి ఫంక్షన్ హాల్ వరకు కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అమరవీరులను స్మరిస్తూ ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్. బాలరాజు ఎర్రజెండాను ఆవిష్కరించారు. కామ్రేడ్ వై.వి. రావు, కామ్రేడ్ పూసల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా హాజరైన కలవేన శంకర్, ఎస్. బాలరాజులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని మండిపడ్డారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి, కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా కాలరాస్తోందని దుయ్యబట్టారు. దేశంలో చట్టబద్ధమైన హక్కులు, సంక్షేమ సౌకర్యాలు సాధించిపెట్టిన ఘనత ఒక్క ఏఐటీయూసీకే దక్కుతుందని వారు గుర్తుచేశారు. ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల బ్రతుకులు మారడం లేదని, పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని స్పష్టం చేశారు.ం

ఉద్యోగ భద్రత, ఉపాధి హక్కుల కోసం దేశవ్యాప్తంగా అన్ని సంఘాలను ఏకం చేసి ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కడారి సునీల్ జిల్లా వార్షిక నివేదికను ప్రవేశపెట్టగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ మెంబర్ మారగోని ప్రవీణ్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, గౌతమ్ గోవర్ధన్, రామగుండం సీపీఐ కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, నాంసాని శంకర్, రెడ్డపాక లక్ష్మణ్, కే. రాజరత్నం, ఎం.ఆర్.సి. రెడ్డి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, ప్రజానాట్యమండలి యజ్జ రాజయ్య బృందం ఆలపించిన విప్లవ, అమరవీరుల గీతాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.









# దేశ భవితకు పునాది వేసిన నేత రాజీవ్ గాంధీ

- దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం వారిది
- రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి

**ధర్మపురి, ఆగస్టు 20, (ది క్రైమ్ న్యూస్):** నేడు ప్రపంచ దేశాలతో పోటీపడి ప్రపంచం గర్వించే విధంగా భారతదేశం ఎదగడానికి కారణం దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారత దేశానికి కంప్యూటర్లను పరిచయం చేశారని అన్నారు. వారి స్ఫూర్తితో మొదలైన కంప్యూటర్ ఈరోజు సాఫ్ట్ వేర్ రంగంలో భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చిందని అన్నారు. లక్షలాదిమంది నైపుణ్యం పెంచుకొని ప్రపంచ దేశాల్లో సాఫ్ట్ వేర్ రంగాల్లో స్థిరపడ్డారని ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఓటు హక్కు వయసు 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి భారతదేశ ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వాములను చేశారని అన్నారు. దేశ ఐక్యత కోసం రాజీవ్ గాంధీ అనేక కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగారని మంత్రి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతకు సమగ్రతకు పాటుపడాలని మంత్రి అడ్లూరి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు వేముల రాజు, సౌళ్ల భీమన్న తదితరులు పాల్గొన్నారు.





# నోరూరించే పిజ్జా..! ఒక్క ముక్క మీ జీవితాన్ని ఏం చేస్తుందో తెలుసా..?



ప్రస్తుతం అత్యంత ప్రజాదరణ పొందిన జంక్ ఫుడ్స్‌లో పిజ్జా ఒకటి. పిజ్జాని చాలా మంది తరచూ తింటూ ఉంటారు. కానీ అది జంక్ ఫుడ్. టేస్ట్‌కి చాలా మంచిది. కానీ ఆరోగ్యం కోసం కాదు. పిజ్జాతో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. పిజ్జా అతిగా తినడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తే మొదటికే మోసం వస్తుందని హెచ్చరిస్తున్నారు. పిజ్జాలో సోడియం స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. మీరు ప్రతిరోజూ అలాంటి పిజ్జా తింటే, అది అధిక రక్తపోటుకు దారితీస్తుంది. మీరు ఒకేసారి మొత్తం పిజ్జా తింటే, మీరు మీ రోజువారీ సోడియం తీసుకోవడం అధికంగా చేస్తున్నారని అర్థం. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె సమస్యలను కలిగిస్తుంది. పిజ్జా తినడం వల్ల వచ్చే మరో ప్రమాదకరమైన వ్యాధి గుండెపోటు. మాంసాలతో తయారు చేసిన పిజ్జా తింటే, అది ఊబకాయం, కొన్ని క్యాన్సర్, గుండె సమస్యలను కలిగిస్తుంది. ఈ ప్రాసెస్ చేసిన మాంసాలను ఎక్కువగా తినడం గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. తరచుగా పిజ్జా తినడం వల్ల వచ్చే సమస్యలలో మధుమేహం ఒకటి. పిజ్జా తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగి క్రమంగా డయాబెటిస్‌గా మారుతుంది. పిజ్జా వంటి అధిక కొవ్వు ప్రాసెస్ చేసిన ఆహారాలు తినడం వల్ల కడుపు, పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దానికి తోడు బరువు విపరీతంగా పెరిగిపోతుంది. దీంతో ఇతర సమస్యలు కూడా పెరుగుతున్నాయి. పిజ్జాతో ముందుగా వచ్చే అతి పెద్ద సమస్య మలబద్ధకం..! పిజ్జా కోసం వాడే మైదా సరిగా జీర్ణం కాదు. ఒక స్లైస్? చీజ్? పిజ్జాలో 400 కెలరీలు ఉంటాయి. ఒక్క స్లైస్‌తో ఆపలేము కదా! ఫలితంగా.. వేగంగా బరువు పెరిగిపోతారు. రిఫైన్డ్ ఫ్లోర్‌తో తయారు చేయడంతో పిజ్జా చాలా హెవీగా ఉంటుంది. ఏ పని చేయలేకపోతాము. అయితే.. పిజ్జాని అప్పుడప్పుడు తినడంలో తప్పు లేదు.కానీ దానిని ఎక్కువగా తినడమే సమస్య! అప్పుడప్పుడు క్వాంటిటీ తగ్గించి తినండి.

# బేబీ కార్న్ తింటే ఇన్ని లాభాలా..?

## తప్పకుండా తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే..

బేబీ కార్న్ రుచికరమైన, పోషకమైన ఆహారం. ఇది పూర్తిగా ఆకులతో చుట్టబడినందున పురుగుమందుల ప్రభావాల ఉండదు. బేబీ కార్న్‌లో భాస్వరం పుష్కలంగా లభిస్తుంది. అంతే కాకుండా కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, కాల్షియం, ఐరన్, విటమిన్లు కూడా ఇందులో లభిస్తాయి. కొలెస్ట్రాల్ లేకుండా, ఫైబర్ పుష్కలంగా ఉండటం వలన ఇది తక్కువ కేలరీల ఆహారం. ఇది గుండె రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బేబీ కార్న్‌లో లుటీన్, జియాక్సంతిన్ వంటి అవసరమైన కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని సరైన రీతిలో నిర్వహించడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. బేబీ కార్న్‌లోని పొటాషియం మరియు ఫైబర్ కలయిక రక్తపోటును నియంత్రించడంలో, హృదయ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. బేబీ కార్న్ అనేది యాంటీఆక్సిడెంట్ పవర్‌హౌస్. ఇది రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన బూస్ట్‌ని ఇవ్వడం ద్వారా అనారోగ్యం నుండి శరీరం రక్షణకు మద్దతు ఇస్తుంది. బేబీ కార్న్ మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాల యొక్క గొప్ప మూలం. బేబీ కార్న్ డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ సమస్యలతో బాధపడేవారికి బేబీ కార్న్ దివ్యౌషధం. బేబీ కార్న్‌లోని అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియలో సహాయపడుతుంది. సాధారణ ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. మీరు స్థూలకాయం సమస్యతో సతమతమవుతున్నట్లయితే బేబీ కార్న్ తప్పనిసరిగా తినాలి. బేబీ కార్న్ చర్మానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. నిజానికి, విటమిన్ సి బేబీ కార్న్‌లో పుష్కలంగా లభిస్తుంది. ఇది కాకుండా, బేబీ కార్న్‌లో ఉండే పోషకాలు చర్మ కణాలను పునరుజ్జీవింపజేస్తాయి. మీ చర్మం మృదువుగా కనిపిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గాలంటే బేబీ కార్న్ తినాలి. నిజానికి, బేబీ కార్న్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్తపల్లి గురు ప్రసాద్





**మధిర ప్రతినిధి(ది క్రైమ్ న్యూస్):ఆగస్టు 20:** మధిర నియోజకవర్గ లో గురువారం నాడు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్తపల్లి గురు ప్రసాద్ ఊటుకూరి వెంకటేశ్వర్లు ఎక్స్చేంజ్ కానిస్టేబుల్ కుమారుడు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, అనంతరం ఇటు వల్లే ప్రమాదానికి గురై కాల్ ప్యాక్చర్ అయిన జిల్లా డిగ్రీ కళాశాల లెక్చలర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పగడి కత్తుల విజయకుమార్ను వారి గృహంలో పరామర్శించిన గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురు ప్రసాద్ ఈ కార్యక్రమంలో జిల్లా టీజీవో ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి జిల్లా అసోసియేషన్ నాయకులు పగిడిపల్లి బాబు మేళ్లచెరువు బాబు కోట ఆదినారాయణ వెల్లంకి బాబు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన నీరు... జీవితం ఆరోగ్యంగా ఉండటానికి తొలి మెట్టు

- ప్రతి బొట్టులో ఆరోగ్యం... తాగునీటి ఇబ్బందులకు చెక్!

-పన్నూర్ ఆర్వో వాటర్ ప్లాంట్‌లో నూతన పరికరాల ఏర్పాటు- గ్రామ సర్పంచ్ చిందం మహేష్



**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం పన్నూర్ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా స్థానిక ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆధునీకరించినట్లు గ్రామ సర్పంచ్ చిందం మహేష్ తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతో నాణ్యమైన తాగునీటిని అందిస్తూ వేలాది కుటుంబాలకు తోడుగా గ్రామస్తులకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్లాంట్‌లో పలు నూతన పరికరాలను ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆధ్వర్యంలో ప్లాంట్‌లో కొత్తగా 1 హెచ్‌పీ (1 న్యూ) రాయల్ మోటార్,రెండు సిలిండర్లు,ఓ యూనిట్, రెండు ఫిల్టర్లతో పాటు నీటిని సురక్షితంగా శుద్ధి చేసే డోజింగ్ కెమికల్ సిస్టమ్‌ను బిగించారు. అలాగే, కొంతకాలంగా పనిచేయకుండా పోతున్న 'ఐ బెజర్' పంపుకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ..ప్రజల ఆరోగ్య దృష్ట్యా నిరంతరం స్వచ్ఛమైన నీటిని అందించేందుకు పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, గ్రామస్తులందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చిందం మహేష్ కోరారు.

## స్వయం సహాయక సంఘాల సభ్యులకు వ్యక్తిగత ఖాతాల ప్రారంభం.



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో గురువారం స్వయం సహాయక సంఘాల సభ్యులకు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలు ప్రారంభించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా స్వయం సహాయక సంఘాల నుంచి ఆరుగురు సభ్యులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో రెచపెల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్. బీమారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మైనేని ప్రమీల వార్డు సభ్యులు జుంబర్తి జమున కృష్ణ, ఆసాది దివ్య సహాయ పథక నిర్వహణాధికారి, సంఘాల సమన్వయకర్తలు, బ్యాంకు సిబ్బంది, ఆర్థిక అక్షరాస్యత విభాగం ప్రతినిధులు, గ్రామ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు..ం

### తెల్లగా ఉన్నాయ్ ఇవేం చేస్తాయిలే అనుకునేరు.. ఆ సమస్యలకు దివ్యౌషధం..

ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు.. ఎందుకంటే.. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే, ఉల్లిపాయను ఆరోగ్యానికి నిధిగా భావిస్తారు.. వాస్తవానికి ఉల్లిపాయలు లేకుండా ఏ కూరగాయల రుచి కూడా బాగుండదు.. సాధ్యమైనంత మేరకు ఉల్లి లేకుండా కూరనే వండరు.. అందుకే.. ఏదిఏమైనప్పటికీ.. ఇంట్లో ఉల్లి ఉండాల్సిందే.. ఇంకా ఉల్లిపాయను సలాడ్‌లో కూడా ఉపయోగిస్తారు. వాస్తవానికి అందరి ఇళ్లల్లో ఎర్ర ఉల్లిపాయను ఉపయోగిస్తుంటారు.. ఎర్ర ఉల్లిపాయల వలే తెల్ల ఉల్లిపాయల్లో కూడా ఎన్నో పోషకాలు దాగున్నాయి.జుట్టు సమస్యలు దూరం: తెల్ల ఉల్లిపాయ మీ జుట్టుకు చాలా మేలు చేస్తుంది. మీకు చుండ్రు సమస్య ఉంటే తెల్ల ఉల్లిపాయ రసాన్ని వినియోగించాలి. రసాన్ని తలపై అప్లై చేసి కొంత సేపటి తర్వాత తలను శుభ్రం చేసుకోవాలి. ఇంకా తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తింటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తెల్ల ఉల్లిపాయలో చాలా పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరం నుంచి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడతాయి. మీకు కూడా చెడు కొలెస్ట్రాల్ సమస్య కూడా ఉంటే, మీరు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తినడం ప్రారంభించాలి. ఇది మీ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది: తెల్ల ఉల్లిపాయను తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీలు ఉన్నాయి.. ఇది మీ రక్తపోటును పెరగకుండా చేస్తుంది.. ఇంకా రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. అందువల్ల, మీకు గుండె సంబంధిత సమస్యలు ఉంటే, మీరు తెల్ల ఉల్లిపాయలను తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.0

# విశ్వేజి




## బాధగా తింటున్నారా బరువు పెరుగుతారు!

బరువు తగ్గేందుకు ఆహారపు మోతాదు తగ్గించడం, పదార్థాల్లో మార్పులు చేసుకోవడం మాత్రమే కాదు. ఆహారం పట్ల మన దృక్పథాన్ని కూడా స్పష్టంగా, సానుకూలంగా ఉంచుకోవాలని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. మనసు నిండా అపరాధ భావన పెట్టుకుని ఆరోగ్యకరమైనది తిన్నా సరే, అది శరీరానికి అనారోగ్యాన్నే చేకూరుస్తుందని అంటున్నారు. అందుకే బరువు తగ్గే క్రమంలో ఆహారంతో మన అనుబంధం ఎలా ఉండాలన్నదానికి సంబంధించి కొన్ని సూచనలు చేస్తున్నారు. మనసారా తినండి మైండ్‌ఫుల్‌నెస్ అనేది ఏ పనిలోనైనా ముఖ్యమే. అంటే చేస్తున్న పని మీద పూర్తి ఏకాగ్రత. అలాగే ఆహారం విషయంలోనూ. మనం ఏం తింటున్నాం, దాని రంగు, ఆకృతి, పోషకాలు, రుచి వీటన్నింటినీ అనుభవిస్తూ తినడం వల్ల పొట్టకు తిన్న అనుభూతితో పాటు శరీరానికి ఆరోగ్యం చేకూరుతుంది. బరువు తగ్గాలంటే ఇది ఈ సమయంలో ఇంతే తినాలిఅన్నట్టుగా కాకుండా, ఒక రోజు మొత్తంలోనో ఒక వారం మొత్తంలోనో మనం పూర్తి చేయవలసిన ఆహార లక్ష్యాలను పెట్టుకుని, వాటిని మనసుకు నచ్చిన వేళల్లో నచ్చిన విధంగా తినే ఏర్పాటు చేసుకుంటే పని సులభం అవుతుంది. చోడ్‌దో అప్పుడప్పుడు మనం టెంప్ట్ అయిపోయి తినవద్దు అనుకున్న ఆహారాన్ని కూడా తినేస్తుంటాం. అలాంటప్పుడు 'ఇంక ప్లాన్ మొత్తం నాశనం అయిపోయినట్టే' అని ఫీల్ అవ్వకుండా, ఇవాళ నాకు నచ్చిన ఆహారాన్ని ఎంజాయ్ చేశాను, రేపటి నుంచి మళ్లీ నా ప్రణాళికను అనుసరిస్తాను అనుకోవచ్చు. లేకపోతే అపరాధ భావనతో కీరాదోసకాయలాంటి ఆరోగ్యకరమైన దాన్ని తిన్నా, అది కూడా మన బరువు పెరిగేలా పనిచేస్తుంది. పూర్తిగా నములుతూ, నెమ్మదిగా, ఆకలిని గమనిస్తూ ఆహారం తీసుకోవడం అన్నది హాయిగా బరువు తగ్గేందుకు ఒక మంచి చిట్కా. ఇలా గమనించడం వల్ల నిజమైన ఆకలి లేదా ఊరికే ఆకలిలాగా కలిగే సంకేతాల మధ్య తేడా పసిగట్టవచ్చు. ఎవరైనా నచ్చిన ఆహారాన్ని తినేందుకు అర్హులే. కానీ కొన్ని లక్ష్యాలు సాధించడం కోసం మార్పులు చేసుకున్నా, మనం వాటిని పూర్తి స్థాయిలో పాటించలేకపోవచ్చు. అలాంటప్పుడు మనకు చేతకాదు, నియంత్రణ లేదు.. ఇలా అనుకోకుండా, ఎదుటి వారి పట్ల చూపినట్టే మన పట్ల మనం కూడా సహానుభూతి చూపించుకోవచ్చు. అలా చేయడం వల్ల మరింత బలంగా తయారవుతాం.

## చాపకింద నీరులా..

ఆరోగ్య సంరక్షణలో చాలాదేశాలు ముందున్నప్పటికీ హెపటైటిస్ బి, సి.. ప్రజారోగ్యానికి సవాల్ విసురుతూనే ఉన్నాయి. ఏటా పది లక్షలకు పైగా ప్రాణాలను బలిగొంటున్నాయి. సాధారణ ప్రజలతో పోలిస్తే.. శ్రామిక మహిళలపై అధిక ప్రభావం చూపుతున్నాయి. ఈ 'సైలెంట్ ఇన్‌ఫెక్షన్లు'.. చాపకింద నీరులా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. హెపటైటిస్ బి, సి లక్షణాలతో అనారోగ్యానికి గురైనప్పుడు.. చాలామంది మామూలు అలసట, హార్మోన్ల హెచ్చుతగ్గులు, ఒత్తిడిగా భావిస్తుంటారు. దాంతో వ్యాధి ముదిరి ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగాలు చేస్తున్న మహిళల్లో సమయ పరిమితులు, బాధ్యతలు సర్వసాధారణం. ఈ క్రమంలో ఆరోగ్య సంరక్షణపై అంతగా దృష్టిపెట్టడం లేదు. కొన్ని సంస్థలు వెల్‌నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులకే ఎక్కువగా స్క్రీనింగ్ చేస్తున్నాయి. హెపటైటిస్ నిర్ధారణ పరీక్షలు అరుదుగానే జరుగుతున్నాయి. అంతేకాకుండా.. డయాగ్నోస్టిక్ కేంద్రాలు, క్లినిక్స్ వంటివి సాధారణ వ్యాపార సమయాల్లోనే నడుస్తాయి. దాంతో, ఉద్యోగ-ఉపాధి రంగాల్లో పనిచేసేవారికి స్క్రీనింగ్ చేయించుకోవడం వీలు కావట్లేదు. ఫలితంగా, రోగనిర్ధారణ పరీక్షలు తగ్గి.. వారి ప్రాణాల మీదికి వస్తున్నది. ఈ సమస్యలకు ఆన్-సైట్ స్క్రీనింగ్ సౌకర్యాలు లేకపోవడం కూడా సమస్యను మరింత జఠిలంగా మారుస్తున్నది.

# గట్ హెల్త్‌కు బెస్ట్ ఫుడ్స్ - ఎన్నో సమస్యలకు పరిష్కారం..!!



ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి పోషకాలు అవసరం. మనం తీసుకునే ఆహారం జీర్ణమై శరీరానికి శక్తిని ఇవ్వటంలో జీర్ణ వ్యవస్థ ప్రధాన భూమిక పోషిస్తోంది. కడుపు ఆరోగ్యం బాగుంటేనే శరీరం పూర్తి ఫిట్ గా.. అన్ని రకాల శక్తి అందుతుంది. ఏ మాత్రం జీర్ణవ్యవస్థ సక్రమంగా లేకపోయినా.. శరీరం లో ఎన్నో సమస్యలు మొదలవుతాయి. జీర్ణవ్యవస్థ బాగుండాలంటే గట్ ఆహారం చాలా అవసరం. దీని ద్వారా పూర్తిగా జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. జీర్ణ క్రియను మెరుగు పర్చేందుకు కొన్ని ఫుడ్స్ ను తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణవ్యవస్థను గట్ అని కూడా పిలుస్తారు. ఇది కడుపు, ప్రేగులు మరియు పెద్దప్రేగులను కలిగి ఉంటుంది. జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేయకపోవటానికి అనేక కారణాలు ఉంటాయి. అందులో అధిక యాంటీ బయోటిక్స్ వినియోగం.. ఒత్తిడి.. నిద్ర లేకపోవటం.. శారీరక వ్యాయామ లేమి.. ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకోవటం వంటివి కారణాలుగా చెబుతున్నారు. ఆరోగ్యకరమైన గట్ నిర్వహణ కోసం పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, బీన్స్, గింజలు, తృణధాన్యాలు వంటివి అవసరం. ఎక్కువగా ఫైబర్ ఆహారం జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. పప్పులు, గింజలు, ధాన్యాలు లేదా గింజలు వంటి ఎంపిక చేసిన కూరగాయల వేరియంట్‌లలో లభించే ప్రీబయోటిక్ ఫైబర్‌ల నుండి గట్ ఆరోగ్యం చాలా వరకు ప్రయోజనం పొందవచ్చు. పండ్లు మరియు కూరగాయల ద్వారా శరీరానికి కావాల్సిన విటమిన్లు, ఖనిజాలు మరియు ఆరోగ్యాన్ని ఇచ్చే పదార్థాలు లభిస్తాయి. %ూశ్రీంశీ =ఝఉ% తిరుమల కొండకు ఉచిత ప్రయాణం, పరిమితం - ఇక ఫ్రీ బస్సులో ఇవి తప్పనిసరి..!! జీర్ణవ్యవస్థలో ప్రేగులకు నీరు తప్పనిసరి. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంతో పాటు పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది మరియు మలాన్ని మృదువుగా చేస్తుంది. మూలికలు, సుగంధ ద్రవ్యాలు, రంగు రంగుల పండ్లు మరియు కూరగాయలు, గింజలు మరియు గింజలు, గ్రీన్ - బ్లాక్ టీ, కాఫీ, కోకో మరియు డార్క్ చాక్లెట్ వంటి పాలీఫెనాల్స్ అధికంగా ఉండే ఆహారాలు గట్ మైక్రోబయోమ్ కు మేలు చేస్తాయి. పెరుగు, కిమ్చి, సౌర్‌క్రాట్, కేఫీర్, కొంబుచా మరియు టేంపే వంటి పులియబెట్టిన ఆహారాలు జీర్ణ ఆరోగ్యంకు ప్రయోజనకరం. ధ్యానం, నడక, తగినంత నిద్ర, ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. వీటి ద్వారా జీర్ణ వ్యవస్థను బలోపేతం చేసుకుంటే.. శరీరం బలంగా.. ఆరోగ్యంగా ఉంటుంది. ఇతరత్రా సమస్యల పరిష్కారానికి మేలు చేస్తుంది.

# చిన్న పిల్లలకూ నిద్ర ఉండట్లేదు..

## మంచిగా పడుకోవాలంటే పేరెంట్స్ ఈ టిప్స్ పాటించాలి!

ఒత్తిడి.. పెద్దల్నే కాదు, పిల్లల్నీ చిత్తు చేస్తున్నది. విద్యాపరమైన టార్గెట్లలో బాల్యం బందీ అవుతున్నది. ఇక డిజిటల్ గ్యాడ్జెట్ల వాడకం.. పిల్లల నిద్రా నాణ్యతను దెబ్బతీస్తున్నది. వాటిల్లోంచి వచ్చే బ్లూలైట్ వల్ల.. నిద్రను నియంత్రించే మెలటోనిన్ సహజ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతున్నది. మొత్తంగా.. నేటితరం చిన్నారులకు కంటినిండా నిద్ర కరువైపోతున్నది. జీవనశైలిలో మార్పుల వల్ల ఈ సమస్య నుంచి బయట పడే అవకాశం ఉన్నది. కొంతమంది పిల్లలు.. ఇలా పడుకోగానే అలా నిద్రలోకి జారుకుంటారు. కొందరికి అస్సలు నిద్రపట్టదు. అలాంటి వారిని నిద్రపుచ్చడానికి తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. జీవనశైలిలో వచ్చిన మార్పులే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, చిన్నారుల ఎదుగుదలలో ఆహారం తర్వాత నిద్రే కీలకమైంది. మెదడు వికాసానికీ నిద్ర దోహదం చేస్తుంది. కాబట్టి, పిల్లలకు కంటినిండా నిద్ర ఎంతో అవసరం. ఇందుకోసం పిల్లలకు ప్రత్యేక దినచర్యను అలవాటు చేయాలని చెబుతున్నారు నిపుణులు. కథల పుస్తకాలు చదవడం, చిన్నచిన్న వ్యాయామాలు, మృదువైన సంగీతం వినడం వంటివి పిల్లల మనసును ప్రశాంతపరుస్తాయి. ఇక స్క్రీన్ టైమ్‌ను తగ్గించడం, పడుకునే ముందు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను పక్కన పెట్టేయడం.. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. వారాంతాల్లోనూ ఒకే సమయానికి నిద్రలేచే అలవాటు.. నిద్ర చక్రాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇక పిల్లల్లో నిద్రను ప్రోత్సహించడానికి.. బెడ్‌రూమ్ చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోవాలి. మంచం సౌకర్యవంతంగా ఉండాలి. మనసుకు ప్రశాంతత చేకూర్చే పుస్తకాలు కూడా మంచి నిద్రకు ఆహ్వానం పలుకుతాయి. రాత్రి పడుకునే ముందు శరీరాన్ని సున్నితంగా స్ట్రెచ్ చేయడం, యోగా లాంటివీ.. నిద్రకు సహకరిస్తాయి. అయితే, ఇలాంటి దినచర్యలను పాటించడం కేవలం స్వల్పకాలిక పరిష్కారం కోసమే కాదు. ఇది పిల్లల్లో భావోద్వేగ పరంగా, మానసికంగా సానుకూల




మార్పు తీసుకొస్తుంది. స్థిరమైన, ప్రశాంతమైన దినచర్య.. పిల్లలకు స్వీయ నియంత్రణపై నైపుణ్యాన్ని నేర్పుతుంది. దీర్ఘకాలంలో పిల్లలు ఒత్తిడిని నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. మెరుగైన భావోద్వేగాలను కలిగి ఉంటారు. మంచినిద్ర వేసే ఈ పునాది.. పిల్లల తరువాతి జీవితంలో మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని పలు సర్వేలూ చెబుతున్నాయి.

# మార్కెట్

## మొబైల్స్‌పై జీఎస్టీ 5 శాతమే వేయాలి..

### కేంద్ర ప్రభుత్వానికి ఐసీఈఏ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 19: మొబైల్ ఫోన్లు, వాటి విడిభాగాలపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను 5 శాతానికి తగ్గించాలని భారతీయ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం 18 శాతం పడుతుండగా.. ఇది చాలా భారంగా ఉందని పేర్కొన్నది. జీఎస్టీ స్లాబుల సంఖ్యను 4 నుంచి 2కు తగ్గించేందుకు మోదీ సర్కారు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఐసీఈఏ పై విధంగా కోరుతున్నది. కాగా, ప్రస్తుతం రోజువారీ వినియోగ ఉత్పత్తులపై 5 శాతం, స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్-సర్వీసెస్‌పై 18 శాతం, లగ్జరీ-హానికర ఉత్పత్తులపై 28 శాతం జీఎస్టీ పడుతున్నది. అయితే వీటిలో 12, 28 శాతం రేట్లను తొలగించి.. 5, 18 శాతం రేట్లకే జీఎస్టీ విధానాన్ని పరిమితం చేయాలని భావిస్తున్నారు. 12 శాతం స్లాబులోని 99 శాతం గూడ్స్‌ను 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం గూడ్స్‌ను 18 శాతంలోకి మార్చనున్నట్టు తెలుస్తున్నది. అయితే 5, 18 శాతం స్లాబుల్లో ఇప్పుడున్న వస్తూత్పత్తులపై పన్ను భారం ఇకపైనా అలాగే ఉంటుందని సమాచారం. దీంతో మొబైల్ ఫోన్లపై పన్నును తగ్గించాలని, దాన్ని 5 శాతం స్లాబులోకి మార్చాలని ఐసీఈఏ కోరుతున్నది. నేటి డిజిటల్ యుగంలో విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవలు, పాలనాపరమైన అంశాల్లో మొబైల్ ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందని, పన్ను భారాన్ని తగ్గించాలని ఐసీఈఏ చైర్మన్ పంకజ్ మహీం ద్రు అంటున్నారు. కాగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో వచ్చే నెల జీఎస్టీ కౌన్సిల్ భేటీలో ఇది తేలనున్నది.




# రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు.. భారతీయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం

### టారిఫ్‌లు కొనసాగితే వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాలకు కష్టాలు

### ఆటో విడిభాగాల తయారీ, ఎంఎస్ఎంఈలకూ ఇబ్బందులే

### ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆందోళనలపై నిపుణులు






న్యూఢిల్లీ : అమెరికాలోకి వచ్చే భారతీయ వస్తూత్పత్తులపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు.. లక్షల్లో ఉద్యోగాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే దేశీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారిప్పుడు. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పైనే ప్రధానంగా ఆధారపడిన భారత వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 3 లక్షలదాకా ఉద్యోగాలు రిస్క్‌లో పడవచ్చని అంచనా వేస్తుండటం గమనార్హం. దేశంలో పెద్ద ఎత్తున ఉండే డిమాండ్, అమెరికాయేతర దేశాలకు భారీగా జరుగుతున్న ఎగుమతుల వల్ల సుంకాల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని కొందరు చెప్తున్నా.. మెజారిటీ విశ్లేషకులు మాత్రం కీలక రంగాలు కుదేలేనన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వాహన విడిభాగాల తయారీ సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లు ఒడిదొడుకులకు గురి కావచ్చంటున్నారు. ఔషధ రంగం వంటి ఒకట్రెండు ఇండస్ట్రీలపై టారిఫ్‌ల ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చంటూనే.. చివరకు ఐటీ సేవలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) కూడా ప్రభావితం కావచ్చని చెప్తుండటం ఆందోళనల్ని రేకెత్తిస్తున్నది. కొత్త కొలువుల్లేవ్.. పాత పనులుండవ్ భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల ఎగుమతుల్లో మెజారిటీ వాటా అమెరికాదే. అందుకే ఆ దేశం టారిఫ్‌లు ఇప్పుడు ఈ రంగాల్లో ప్రకంపనల్ని పుట్టిస్తున్నాయి. పెరిగే సుంకాల భారం.. అమెరికాలో భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల వస్తూత్పత్తుల ధరల్ని పెంచగలవు. ఇదే జరిగితే మార్కెట్‌లో అమ్మకాలు పడిపోతాయి. ప్రత్యామ్నాయంగా అమెరికన్లు ఇతర దేశాల నుంచి వస్తున్న వస్త్ర, రత్నాలు-ఆభరణాల వైపు చూసే వీలున్నది. దీంతో క్షీణించే ఎగుమతులు.. ఉత్పత్తి తగ్గుదలకు దారితీస్తే అంతిమంగా వ్యయ నియంత్రణ, ఉద్యోగుల తొలగింపులు, నష్టాల్లో ఉన్న సంస్థల మూసివేతలే ఉంటాయని ఆయా రంగాల నిపుణులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే సుంకాలు ఇలాగే కొనసాగితే దేశీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 2 నుంచి 3 లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డట్టేనని అంచనా వేస్తున్నారు. ఇక ఉన్న ఉద్యోగాలనే తీసేసే కంపెనీలు.. కొత్తగా నియామకాలకు ఎందుకు వెళ్తాయని కూడా ప్రశ్నిస్తున్నారు. దీంతో ఉద్యోగావకాశాలూ సన్నగిల్లుతాయని పలువురు పేర్కొంటున్నారు. తాత్కాలిక, కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో లాజిస్టిక్ వర్కర్లు, షాప్-ఫ్లోర్ వర్కర్లు, సేల్స్ సిబ్బందికి ఇబ్బందులేనన్న అంచనాలున్నాయి. టెక్స్‌టైల్స్, ఆటో కంపోనెంట్స్, వ్యవసాయ, రత్నాలు-ఆభరణాల రంగాలు అమెరికా సుంకాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే వీలున్నది. టారిఫ్‌లు 6 నెలలు ఇలాగే ఉంటే అత్యధికంగా జీవనోపాధినిస్తున్న వస్త్ర పరిశ్రమల్లో లక్ష ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉన్నది. సూరత్, ముంబై సీప్జ్ వంటి రత్నాల హబ్‌ల్లోనూ పెద్ద ఎత్తున ఉద్యోగులు రిస్క్‌ను ఎదుర్కొంటారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం..



కుత్బుల్లాపూర్, (ది క్రైమ్ న్యూస్) కొంపల్లి, ఆగస్టు 20: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని దూలపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వేడుకలు నిర్వహించారు. బైరి భాస్కర్ గౌడ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ బ్యాంక్ చైర్మన్ గారశే నరేందర్ రాజు, మాజీ ఎంపీటీసీ అశోక్, మోహన్‌రావు, మల్లేష్, బోగారం వెంకటేశ్వరరావు, నాగేష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. దేశ అభివృద్ధి, సాంకేతిక రంగం పురోగతికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## నిత్యావసర సరుకులు అందజేత



లక్షెట్టిపేట, ఆగస్టు 20 (ది క్రైమ్ న్యూస్): మండలంలోని రంగపేటకు చెందిన పారిశుద్ధ్య కార్మికుడు ఆవుల వెంకటేష్ ఇటీవల మరణించడంతో గురువారం హెల్పింగ్ ట్రస్ట్ రంగపేట ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. హెల్పింగ్ ట్రస్ట్ వారు 50 కేజీల బియ్యంతో పాటు పలు రకాల సరుకులు అందజేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పకుర్తి నారాయణ, తోటపల్లి మహేందర్, సిసింద్రీ, సతీష్, శ్రీనివాస్ రవి, షఫీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- సీపీ గౌష్ ఆలం**




కరీంనగర్ టౌన్, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్) కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఎన్నికైంది. మొత్తం 34 మంది ప్రతినిధుల నుంచి 13 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా ఏ. సతీష్, పీసీ 3108 ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా బి. శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బి. వంశీకృష్ణ, ఎస్ఐ ఆఫ్ పోలీస్ ఎన్నికయ్యారు.సెక్రటరీగా సీహెచ్. నర్సింహారావు, ఎస్ఐ, జాయింట్ సెక్రటరీగా ఏ. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జె. ఓదయ్య, పీసీ , ట్రెజరర్‌గా ఆర్. చంద్ర మౌళి, పీసీ ఎన్నికయ్యారు.యూనిట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎం. ప్రవీణ్ రెడ్డి , వి. మల్లేశం , బి. శ్రీధర్ ఏ. తిరుపతి , కె. మహేష్ , వి. శైలజ ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గం పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న డీసీపీ.

రామగిరి,ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):- పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కుటుంబ సభ్యులతో వెళ్లారు. ఆలయ చైర్మన్ కోరుకొప్పుల సత్యనారాయణ గౌడ్, గ్రామ సర్పంచ్ ముసుగుల నరేందర్ రెడ్డిలు స్వాగతం పలికి వారిచే అభిషేకం చేయించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో డీసీపీ దంపతులను ఘనంగా సన్మానించారు. అర్చకులు రుద్రమట్ల జయం శర్మ రుద్రభట్ల కౌశిక్ ఉన్నారు. ఈ సందర్భంగా డిసిపి దంపతులను ఘనంగా సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.



# పెద్దపల్లికి అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

## -ఎంపీ గడ్డం వంశీకృష్ణ



రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):- పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మంజూరైన రైల్వే అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాల్సిందేనని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దక్షిణ మధ్య రైల్వే అధికారుల సమావేశంలో గట్టిగా డిమాండ్ చేశారు. ప్రజల నిధులతో మంజూరైన ప్రాజెక్టులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెట్టడం సరికాదని స్పష్టం చేశారు. ?1,000 కోట్లకు పైగా విలువైన =ాదీలు, ఖీాదీలు, ఇతర రైల్వే అభివృద్ధి పనులకు అనుమతులు వచ్చినా.. ఆన్‌గ్రౌండ్‌లో పనులు ప్రారంభం కాకపోవడం తీవ్ర విచారకరంలి అని ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో రైల్వే బోర్డు నుంచి దక్షిణ మధ్య రైల్వే అధికారుల వరకు నిరంతరం ఫాలోఅప్ చేస్తున్నప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై అధికారులను ప్రశ్నించారు.శాంక్షన్ ఇచ్చి పనులు చేయకపోతే ఆ నిధులు ఎందుకు? ప్రజల కోసం మంజూరైన ప్రాజెక్టులు కాగితాలకే పరిమితం కాకుండా నేలమీద కనిపించాలి”లి అని వంశీకృష్ణ స్పష్టం చేశారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రైల్వే స్టేషన్లను ఆధునీకరించేందుకు ఒక్కో స్టేషన్‌కు సుమారు ?30 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా కృషి చేస్తున్నామని, ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దాదాపు లి?150 కోట్ల విలువైన పనులు పూర్తయ్యేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి నుంచి రైల్వేకు భారీగా ఫ్రైట్ ఆదాయం వస్తున్నప్పటికీ, అదే స్థాయిలో పెద్దపల్లి ప్రాంతానికి రైల్వే మౌలిక వసతులు కల్పించకపోవడం పట్ల ఎంపీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. లిసింగరేణి, బొగ్గు గనుల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు, రైల్వే సరుకు రవాణాకు పెద్దపల్లి భారీగా ఆదాయం అందిస్తున్నా.. పెద్దపల్లికి రావాల్సిన అభివృద్ధి మాత్రం ఎందుకు ఆగిపోవాలి?లి అని ప్రశ్నించారు.ఇది ఎవరి వ్యక్తిగత డబ్బు కాదు.. ప్రజల సొమ్ము. పెద్దపల్లి ప్రజల హక్కు. మంజూరైన ప్రతి రూపాయి అభివృద్ధి పనుల్లో ఖర్చు కావాల్సిందే” అని వంశీకృష్ణ తేల్చిచెప్పారు.బీజేపీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాల పట్ల వివక్ష చూపుతున్నారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని, ఈ అంశంపై కేంద్ర రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లి సమాధానం కోరుతామని తెలిపారు.

పెద్దపల్లి హక్కుల కోసం ఢిల్లీ నుంచి క్షేత్రస్థాయి వరకు పోరాటం కొనసాగిస్తామని, మంజూరైన ప్రతి రైల్వే ప్రాజెక్టు ప్రారంభమయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



లక్షెట్టిపేట, ఆగస్టు 20, (ది క్రైమ్ న్యూస్) : జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూ సంబంధిత అంశంపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత అంశంపై అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం హాజీపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా, భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీస్ కు నోటీసుల జారీ, తదుపరి చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించి, సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ, యూఎల్‌సీ దరఖాస్తుల క్లియరెన్స్ వేగవంతం

**రీటైనేబుల్ భూముల వివరాలు పరిశీలించి జీవోల ప్రకారం అప్‌లోడ్ చేయాలి**

**పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి.. రాత్రివేళల్లోనూ పనులు పూర్తి చేయాలి: కలెక్టర్ మను చౌదరి**



మేడ్చల్, ఆగస్టు 20( ది క్రైమ్ న్యూస్) : 22ఏ నిషేధిత భూములు, అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) పరిధిలోని పెండింగ్ దరఖాస్తుల క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. రీటైనేబుల్ భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వం జారీ చేసిన జీవోల ప్రకారం అప్‌లోడింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని యూఎల్‌సీ విభాగాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలు, యూఎల్‌సీ పరిధిలోని దరఖాస్తులు, ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలు, నిబంధనల ప్రకారం భూముల వివరాలను పరిశీలించి అర్హత ఉన్న దరఖాస్తులను క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి హాల్‌లో వివిధ మండలాల నుంచి వచ్చిన సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, డీఐలు, కంప్యూటర్ ఆపరేటర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో భూముల వివరాలను పరిశీలించడం, రికార్డులను ధ్రువీకరించడం, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. యూఎల్‌సీకి సంబంధించిన ఆన్‌లైన్ డేటాలో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని తెలిపారు. 22ఏ నిషేధిత భూముల జాబితాలను జాగ్రత్తగా పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మాత్రమే మార్పులు, క్లియరెన్స్ ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రెవెన్యూ రికార్డులు, భూముల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తుల సంఖ్యను తగ్గించేందుకు మండలాల వారీగా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. యూఎల్‌సీ ఆన్‌లైన్ డేటాను త్వరగా క్లియర్ చేసేందుకు క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియను సత్వరమే పూర్తి చేసేందుకు సిబ్బంది అవసరమైతే రాత్రివేళల్లోనూ విధులు నిర్వహించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన క్లియరెన్స్ ఇవ్వాలని కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు.

## కాంట్రాక్టర్ అడుగుతున్న పాత బిల్లులు ఎక్కడివో జర గుర్తు చేసుకోండి...!

**బిల్లులు చెల్లించి మూడు నెలల్లో రోడ్డును పూర్తి చేస్తాం**



గన్నేరువరం, ఆగస్టు20(ది క్రైమ్ న్యూస్) : కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో గురువారం కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.పార్టీ మండలాధ్యక్షుడు బొడ్డు సునీల్ మాట్లాడుతూ...రసమయి బాలకిషన్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కమాలుద్దీన్‌ను కాంట్రాక్టర్ గా పెట్టుకొని ఇద్దరు కలిషి చీకటి ఒప్పందం చేసుకునే రోడ్డు నిర్మాణం నిలిచేలా కమాలుద్దీన్ కు బిల్లులను ఆపింది రసమయేనని ఆరోపిస్తూ పాత బిల్లులిస్తేనే పనులు ప్రారంభిస్తానంటూ కాంట్రాక్టర్ అంటుండగా పాత బిల్లులు ఎవరి హయంలో ఆగినవో ప్రజలు గుర్తించాలన్నారు.రసమయి నిధులు మంజూరు చేసి ప్రారంభించని పనులను ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రారంభిస్తున్నాడని త్వరలోనే అవి పూర్తి చేస్తామని ధీమా మా వ్యక్తం చేశారు. డిసిసి ఉపాధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ....గత పాలకవర్గంలో ప్రతిపక్ష హోదాలో గుండ్లపల్లి - పొత్తూరు రోడ్డు కోసం పాదయాత్రలు చేసింది కాంగ్రెస్ పార్టేనని, పాదయాత్రలకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకుని, కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టించింది మర్చిపోయారా అంటూ బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో మంజూరైన రోడ్డుకు బిల్లులు ఆపడంతోనే పెండింగ్ సమస్య ఏర్పడిందని, కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించే ఉంటే పాత బకాయిలు ఎక్కడియని ప్రశ్నించారు.అయినా నేడు ఎప్పటి బిల్లులు అప్పుడే ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినా కాంట్రాక్టర్ వినడం లేదని,గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దడం సరైందికాదన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలో అనేక అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యాలయాలను తీసుకురావడంతో పాటు ప్రభుత్వాసుపత్రి కూడా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. కాంట్రాక్టర్కు పాత బకాయిలు చెల్లించి మూడు నెలల్లో రోడ్డును పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేపై నిందలు వేయడం, ప్రభుత్వంపై బురదజల్లడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో సమావేశంలో పాల్గొన్నారు.

# మహిళ కడుపులో గ్లౌజ్‌లు, పేపర్ వైప్స్

**ప్రసవం కోసం వెళ్లిన సమయంలో నిర్లక్ష్యంగా సర్జరీ**

ముంబై,ఆగస్ట్20 : ప్రసవం కోసం ఆస్పత్రికి వెళ్లిన 19 ఏళ్ల మహిళకు డాక్టర్ల నిర్లక్ష్యం శాపంగా మారింది. ఆపరేషన్ చేసిన తర్వాత ఆమె కడుపులోనే గ్లౌజ్‌లు, పేపర్ వైప్స్ వదిలేసి కుట్టేశారు. ఈ ఘటన మహారాష్ట్రలో కలకలం రేపింది. తీవ్ర కడుపునొప్పి, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. ఈ ఘటనపై ఆరోగ్యశాఖ విచారణకు ఆదేశించింది. వడ్వాణి గ్రామానికి చెందిన సంధ్య ఆగస్టు 1న ప్రసవం కోసం బీడ్ జిల్లా ఆస్పత్రిలో చేరారు. అదే రోజు సాయంత్రం ఆమెకు ఆపరేషన్ చేశారు. నాలుగు రోజుల తర్వాత ఆమెను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. అయితే ఇంటికి వెళ్లిన కొద్దిరోజులకే ఆమెకు తీవ్రమైన కడుపునొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలు ప్రారంభమయ్యాయి. మహిళ ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ నిర్వహించిన స్కానింగ్‌లో ఆమె కడుపులో ఏవో వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. రిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను పుణెలోని సాసూన్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మరోసారి శస్త్రచికిత్స నిర్వహించి, ఆమె కడుపులో ఉన్న గ్లౌజులు, పేపర్ వైప్స్ ఉన్నట్లు గుర్తించి వాటిని తొలగించారు. తన భార్య పరిస్థితికి మొదటి ఆపరేషన్‌లో జరిగిన నిర్లక్ష్యమే కారణమని సంధ్య భర్త సూరజ్ గైక్వాడ్ ఆరోపించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.




## మ్యూజికల్ డ్రామా..
# జగమే సంగీతం
### అమెజాన్‌లో 4నుంచి వెబ్ సీరిస్

టాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన మ్యూజికల్ డ్రామా సిరీస్ 'జగమే సంగీతం' ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ ప్రపంచవ్యాప్త ప్రీమియర్ తేదీని అధికారికంగా ప్రకటించింది. కర్ణాటక సంగీత నేపథ్యంతో రూపొందిన ఈ ఒరిజినల్ సిరీస్ సెప్టెంబర్ 4 నుంచి ప్రసారం కానుంది. ప్రముఖ హిందీ సిరీస్ 'బందిష్ బాండిట్స్' స్ఫూర్తితో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌ను పల్నాటి సూర్య ప్రతాప్ సృష్టించి దర్శకత్వం వహించగా, సుష్మిత కొణిదెల నిర్మించారు. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, మధుబాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో అక్షయ్ లగుసాని, సుస్మితా శెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వంగాల సూర్య మనోజ్, శ్రావణి సముద్రాల, ఎ.ఆర్. ప్రభావ్ ఈ సిరీస్‌కు కథను అందించగా, విశాల్ చంద్రశేఖర్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కర్ణాటక సంగీత సంప్రదాయాలను సమకాలీన శ్రుతులతో మేళవిస్తూ ఆయన అందించిన స్వరాలు ఈ కథకు ప్రాణం పోశాయని చెప్పవచ్చు. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో తెలుగుతో పాటు తమిళ డబ్బింగ్ వెర్షన్, ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. ఈ కథ విషయానికొస్తే.. కర్ణాటక సంగీత వారసత్వాన్ని కలిగిన కుటుంబం మరియు దాని మూలాల చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. తన తాత గారి సంగీత వారసత్వాన్ని కొనసాగించాలనుకునే బాలు అనే యువకుడు.. కుటుంబ బంధాలు, రహస్యాలు, సాంప్రదాయ కట్టుబాట్ల మధ్య ఎలా నలిగిపోయాడనేదే ప్రధానాంశం. తన కుటుంబం నిర్మించిన ప్రతిష్టను కాపాడుకుంటూనే, తనకంటూ ప్రత్యేకమైన కళాత్మక స్వరాన్ని ఎలా కనుగొన్నాడనే భావోద్వేగ ప్రయాణాన్ని ఇందులో చూపించనున్నారు. సంగీతంలోని భావోద్వేగ శక్తిని చాటిచెప్పే హృద్యమైన కథే 'జగమే సంగీతం' అని, సంప్రదాయం, ఆశయం వంటి అంశాలను ఇది అద్భుతంగా అన్వేషిస్తుందని తెలిపారు. అలాగే నిర్మాత సుష్మిత కొణిదెల మాట్లాడుతూ.. సంగీతం కేవలం ఒక కళ మాత్రమే కాకుండా, ఆ కుటుంబంలోని ప్రేమ, సంఘర్షణలను తెలిపే భావోద్వేగ భాషగా ఎలా మారుతుందో ఈ సిరీస్ ద్వారా చూపిస్తున్నామని పేర్కొన్నారు. అసాధారణ నటీనటులతో తెరకెక్కిన ఈ సంగీత భరిత ప్రయాణాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆస్వాదిస్తారని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

## తల్లిదండ్రుల మధ్య సేదదీరిన విజయ్ దేవరకొండ ఫోటోను షేర్ చేసిన రష్మిక మందన్నా



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ తన కుటుంబంతో గడిపిన మధురమైన క్షణాలకు సంబంధించిన ఒక క్యూట్ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారీ వర్షాల కారణంగా విజయ్ తాజా సినిమా షూటింగ్ అనూహ్యంగా రద్దు కాగా, ఆ సమయాన్ని ఆయన పూర్తిగా తన కుటుంబంతో కలిసి విశ్రాంతిగా గడపాలని నిర్ణయించుకున్నారు. చిన్నతనంలో తాను ఎంతో ఇష్టపడే ప్రదేశంలో, తన తల్లిదండ్రుల మధ్య హాయిగా నిద్రపోతున్న ఒక అరుదైన ఫోటోను ఆయన తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ పిక్‌కు విజయ్ క్యాప్షన్ ఇస్తూ, వర్షం కారణంగా షూటింగ్ రద్దయిందని, చిన్ననాటి ఇష్టమైన ప్రదేశంలో మధ్యాహ్నం పూట ఇలా ప్రశాంతంగా నిద్రపోవడం వల్ల తన ఎనర్జీ రీఛార్జ్ అయిందని తెలిపారు. అంతేకాకుండా, ఈ అందమైన ఫోటోను తన సతీమణి, ప్రముఖ నటి రష్మిక మందన్న తీశారంటూ ఆమెకు ప్రత్యేకంగా క్రెడిట్ ఇవ్వడం విశేషం. ఈ దంపతుల అన్యోన్యతను చూసి అభిమానులు మురిసిపోతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విజయ్, రష్మిక జోడీ ఆన్ స్క్రీన్‌పై కూడా మరోసారి సందడి చేయడానికి సిద్ధమవుతోంది. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పీరియాడికల్ డ్రామా 'రణబాలి' చిత్రంలో ఈ రియల్ లైఫ్ కపుల్ ఆన్ స్క్రీన్‌పై జంటగా నటిస్తున్నారు.



## మమితా బైజు..
# మరో మూవీతో సిద్ధం

'ఇప్పుడెందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ఇటీవలే తెరపై సందడి చేసి కుర్రకారుని ఆకట్టుకుంది అందాల తార మమితా బైజు. ఇప్పుడీ జోష్‌లోనే మరో ప్రేమకథతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీగా ఉంది. ఆమె, నివిన్ పౌలీ జంటగా నటించిన చిత్రం 'బెత్లెహెం కుడుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా మరో పోస్టర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది మమిత. అందులో ఆమె కూర్చొని చిరునవ్వులు చిందిస్తూ ఆకట్టుకుంటుంది. ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతాన్ నిర్మించిన ఈ రొమాంటిక్ ప్రేమకథా చిత్రం ఈ నెల 21న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది.



టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. వీటిలో బిఎస్‌ఎస్12ను ఈ ఏడాది జులైలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీని మహేశ్ చందు నిర్మిస్తున్నారు. ఈ సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సంయుక్తా మీనన్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆమెకు పాత్రకు సంబంధించిన స్టైలిష్, ట్రెండీ లుక్ విడుదల చేశారు. సంయుక్తా మీనన్ ఇందులో సమీర పాత్రలో నటిస్తున్నట్టు పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే టీం క్లారిటీ రానుంది. ఈ మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నాడు. దాశరథి శివేంద్ర సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. సంయుక్తామీనన్ శర్వానంద్ 37లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. దియా లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.





## 90 ఏళ్ల ఘనమైన నట వారసత్వం మాది

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళు_న్న అక్కినేని త్రయం అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. ఈ సందర్భంగా నాగార్జునతో పాటు అతడి కుమారులు వారి సినీ ప్రయాణం, కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అక్కినేని కుటుంబం నుంచి తొమ్మిది దశాబ్దాల సినిమా చరిత్ర కొనసాగుతుండటం పట్ల టాలీవుడ్ కింగ్ నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. లెగసీ అంటే కేవలం నటులుగా ఉండటం కాదని, మొత్తం సినిమా రంగానికే సేవ చేయడమని ఆయన స్పష్టం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు అడుగుజాడల్లో తాను ప్రయాణించానని, ఇప్పుడు తన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా అదే బాటలో నడుస్తున్నారని తెలిపారు. సృజనాత్మక రంగంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చెబుతూ, షూటింగ్ సెట్స్‌లో ఎవరికోసం ఎప్పుడూ ఇబ్బంది కలిగించకూడదనే తన సిద్ధాంతాన్ని గుర్తుచేసుకున్నారు. 'శివ', 'గీతాంజలి' వంటి సాహసోపేతమైన చిత్రాలతో తాను ఎలా కొత్త మార్గాన్ని ఎంచుకున్నానో, అదే రీతిలో కుమారులు కూడా సొంత గుర్తింపు తెచ్చుకోవాలని నాగార్జున ఆకాంక్షించారు. నాగచైతన్య మాట్లాడుతూ.. దాదాపు 90 ఏళ్ల సినిమా ప్రయాణం కాలాతీతమైనదని, తాత నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చైతూ తెలిపారు. సినిమా పరిశ్రమలోకి వచ్చిన మొదట్లో తనకంటూ ఒక స్టైల్ వెతుక్కునే క్రమంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్నానని, అయితే కాలక్రమేణా సినిమాపై ఉన్న ఇష్టంతో ఆ సవాళ్లను అధిగమించానని చెప్పారు. అక్కినేని కుటుంబం అందించిన లెగసీని కాపాడుకోవడం తమ బాధ్యత అని యంగ్ హీరో అఖిల్ అక్కినేని పేర్కొన్నారు. తమ కుటుంబం నుంచి వచ్చిన వారసత్వాన్ని 'బంగారు బ్యాటన్'తో పోల్చిన ఆయన, దానిని మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తాత ఇచ్చిన వారసత్వాన్ని ఎప్పటికీ గుండెల్లో దాచుకుంటామని అఖిల్ భావోద్వేగంగా పంచుకున్నారు.

## రంభ ఊర్వశి మేనక నుంచి మరో పాట విడుదల

'రంభ ఊర్వశి మేనక' అంటూ అల్లరి చేయడానికి సిద్ధమయ్యారు అల్లరి నరేశ్. ఆయన ప్రధానపాత్రలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇందులోని రెండో పాటను విడుదల చేశారు. 'బ్యాడ్ టైమ్ బ్యాండ్ బాజా' అంటూ సాగే ఈ పాటలో వెళ్లవే పేదరికం.. ఇక్కడే ఇల్లరికం అనే లిరిక్స్ నేపథ్యానికి తగినట్లుగా ఉన్నాయి. చంద్రమోహన్ చింతా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నరేశ్‌కు జోడీగా సురభి నటించారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com